11th YEAR ANNIVERSARY CELEBRATING

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 84 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ ఆదివారం 30 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 84 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SUN 30 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## అమరావతి అంతులేని కథ..



### చంద్రబాబుపై అంబటి రాంబాబు ఫైర్

- అమరావతి భూసేకరణపై మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శలు
- చంద్రబాబు అధికారంలోకి రాగానే భూముల ధరలు తగ్గాయన్న అంబటి
- రాజధాని పేరుతో చంద్రబాబు దోచుకుంటున్నారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విస్తరణ కోసం ప్రభుత్వం మరోసారి భూసేకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. అమరావతి కథ ఒక అంతులేని కథలా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిలో భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు.రాజధాని పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ దోచుకుంటున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఇప్పటికే రాజధాని కోసం రైతులు 35 వేల ఎకరాల భూములు త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ భూములతో కలిపి మొత్తం 50 వేల ఎకరాలతో ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నిర్మిస్తానని గతంలో చంద్రబాబు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ భూసేకరణకు ఎందుకు సిద్ధమవుతున్నారని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయాల వల్ల అమరావతి రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని అంబటి ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణంపై స్పష్టత ఇవ్వకుండా, పదేపదే భూసేకరణ అనడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనని ఆయన అన్నారు. ప్రభుత్వ తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

## ఏపీకి కొత్త సీఎస్..

### 2026 మార్చి నుంచి బాధ్యతలు

- ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్
- 2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ
- ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు
- పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది.మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.




## ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ

- ఐ-బొమ్మ, బప్పం పేర్లు ఎందుకు పెట్టాడో చెప్పిన ఐబొమ్మ రవి!
- ముగిసిన ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ
- సాంకేతిక సమస్య కారణంగా బలపం పేరునే బప్పంగా పెట్టినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం'ల పేర్లు ఎందుకు పెట్టారనే విషయాన్ని ఐ-బొమ్మ రవి విచారణలో వెల్లడించాడు. ఐ-బొమ్మ రవిని అరెస్టు చేసిన పోలీసులు మొదట ఐదు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ కేసులో మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి అతడిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా, నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం

వివరాలు 2లో..

### తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా

## రెండో విడత సేకరణ ఎందుకు

### రెండో విడత అమరావతి భూసేకరణ: చంద్రబాబుకు షర్మిల సూటి ప్రశ్నలు

- ఇది రియల్ ఎస్టేట్ మాఫియా కాదా అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు
- రాజధాని భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పిం చారు. అమరావతి రాజధాని కోసం రెండో విడత భూసేకరణ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ, ఇది రియల్ ఎస్టేట్ మాఫియాను తలపిస్తోందని ఆరోపించారు. "మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపెంగ నూనె కావాలా?" అన్నట్లుగా చంద్రబాబు తీరు ఉందని ఎక్స్ వేదికగా ఎద్దేవా చేశారు.తొలి విడతలో ప్రభుత్వ భూములతో కలిపి 54 వేల ఎకరాల్లో అభివృద్ధి జరిగిపోయిందని చంద్రబాబు భ్రమల్లో ఉన్నారు. రైతుల నుంచి తీసుకున్న 34 వేల ఎకరాల్లో ఒక్క కిలోమీటర్ నిర్మాణం కూడా జరగలేదని, ఐకానిక్ భవనాల ఊసే లేదని విమర్శించారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా మరో 16 వేల ఎకరాలు ఎందుకని నిలదీశారు. అదానీ, అంబానీలకు బాకీ పడ్డారని భూములు సేకరిస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు.దేశంలోని అతిపెద్ద విమానాశ్రయాలు, అంతర్జాతీయ క్రీడా నగరాలతో పోలుస్తూ అమరావతికి వేల ఎకరాలు ఎందుకని షర్మిల అనుమానం వ్యక్తం చేశారు. ముంబై విమానాశ్రయానికి 1850 ఎకరాలు, భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 2200 ఎకరాలు సరిపోయినప్పుడు, అమరావతికి 5 వేల ఎకరాలు అవసరమా అని అడిగారు. బీజింగ్, లండన్ ఒలింపిక్స్ స్పోర్ట్స్ సిటీలు 150 ఎకరాల్లోనే ఉండగా,

వివరాలు 2లో..



## హిందూపురంలో బ్రాహ్మణి పర్యటన..

### పాఠశాలలకు హెరిటేజ్ విరాళాలు

- హిందూపురంకు వస్తే పుట్టింటికి వచ్చినట్టే ఉంటుందన్న బ్రాహ్మణి
- హిందూపురం అంటే నందమూరిపురం అని వ్యాఖ్య
- హెరిటేజ్ ఫుడ్స్ ఆధ్వర్యంలో పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ

పెన్ పవర్ డెస్క్:హిందూపురం నియోజకవర్గానికి రావడం తన పుట్టింటికి వచ్చినంత ఆనందంగా ఉందని ఐటీ, విద్యాశాఖ

వివరాలు 2లో..

## 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు



- పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు.. ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు
- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

## విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం



- కేజీహెచ్ గుండె జబ్బుల విభాగంలో అగ్ని ప్రమాదం
- ఏసీలో షార్ట్ సర్క్యూట్‌తో దట్టంగా అలుముకున్న పొగలు
- వార్డులోని 45 మంది రోగులను సురక్షితంగా తరలించిన సిబ్బంది

పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో పెను ప్రమాదం తృటిలో తప్పింది. గుండె జబ్బుల చికిత్సా విభాగంలో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సిబ్బంది వెంటనే అప్రమత్తం కావడంతో రోగులంతా సురక్షితంగా బయటపడ్డారు.వివరాల్లోకి వెళితే, గుండె జబ్బుల విభాగానికి చెందిన ఆఫీస్ రూమ్‌లోని ఏసీ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో వార్డు మొత్తం దట్టమైన

వివరాలు 2లో..

## బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు: సిద్ధరామయ్య, ఇంకొంతకాలం వేచి చూస్తా: డీకే శివకుమార్

- బ్రేక్ ఫాస్ట్ భేటీలో పాల్గొన్న సిద్ధరామయ్య, డీ.కే. శివకుమార్
- తమ మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవన్న సిద్ధరామయ్య
- అధిష్ఠానం వేచి చూడమన్నది.. ఇంకొంతకాలం వేచి చూస్తానన్న డీకే శివకుమార్



పెన్ పవర్ డెస్క్:అధిష్ఠానం సూచనల మేరకు డీకే శివకుమార్, తాను బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని, కానీ ఏ విషయంపై చర్చించలేదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. ఇరువురు నేతలు కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని, ఇకముందు కూడా ఉండబోవని స్పష్టం చేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని అన్నారు.

వివరాలు 2లో..

## పిన్నెల్లి సోదరుల పాపం పండింది

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

- పిన్నెల్లి సోదరులు ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులని ఆరోపణ
- అధికారాన్ని అడ్డు పెట్టుకుని కన్నూమిన్నూ కానకుండా పెట్రేగిపోయిన అరాచక శక్తి అని ఆగ్రహం
- మాచర్లను రావణకాష్టంలా మార్చేసి, ప్రజలపై దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని విమర్శ

వివరాలు 2లో..



## వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్..

### అమరావతి రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇస్తామన్న పెమ్మసాని

- అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ భేటీ
- వాస్తు సమస్యలున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు
- నెల రోజుల్లో హెల్త్ కార్డులు, పెన్షన్ల సమస్యల పరిష్కారానికి హామీ



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తొలిసారి సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. ఈ భేటీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# అమరావతికి రెండో దశ భూసేకరణ అభివృద్ధి వేగం కోసం కీలక అడుగు

ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి నిర్మాణం పట్ల మరలా చైతన్యం కనిపిస్తోంది. రాజధానిని ప్రపంచస్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం రెండో దశ భారీ భూసేకరణకు సిద్ధమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల స్పష్టంచేసినట్లుగా, భవిష్యత్తు పెట్టుబడులు, అంతర్జాతీయ విమానాశ్రయం, స్పోర్ట్స్‌సిటీ, రైల్వేస్టేషన్ వంటి మౌలిక సదుపాయాల నిర్మాణానికి విస్తృత భూములు తప్పనిసరి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలకంగా నిలిచింది. రాజధాని ప్రాంతం పరిధిలోని ఏడు గ్రామాల్లో 16,666 ఎకరాల భూసేకరణకు సీఆర్డీఏకి అనుమతి ఇస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ భూములతో కలిపి రెండో దశలో మొత్తం 20 వేల ఎకరాల భూమిని సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా అమరావతి నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సమగ్రంగా సిద్ధం చేసేందుకు ప్రభుత్వం ముందడుగు వేసినట్లు స్పష్టమవుతోంది. ఏ ఏ ప్రాంతాల్లో భూసేకరణ కేబినెట్ సమావేశంలో భూసేకరణ చేపట్టే గ్రామాలను సవివరంగా పరిశీలించినట్లు సమాచారం. వైకుంఠపురం, పెదమద్దూరు, కర్లపూడి, హరిశ్చంద్రపురం, వడ్డమాను, పెదపరిమి, ఎంద్రాయి గ్రామాల్లో భూ లభ్యత, యాజమాన్య రికార్డులు, అభ్యంతరాల స్థితి వంటి అంశాలపై అధికారులు సమర్పించిన నివేదికలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలుస్తోంది. గ్రామాల వారీగా ప్రభుత్వం సేకరించాలనుకుంటున్న భూములు ఇలా ఉన్నాయి:

**వైకుంఠపురం - 3,361 ఎకరాలు**
**పేదమద్దూరు - 1,145 ఎకరాలు**
**కర్లపూడి - 2,944 ఎకరాలు**
**హరిశ్చంద్రపురం -2,418 ఎకరాలు**
**వడ్డమాను -1,913 ఎకరాలు**
**పెదపరిమి - 6,513 ఎకరాలు**
**ఎంద్రాయి - 2,166 ఎకరాలు**

రైతుల వద్ద ఉన్న భూములు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల కలయికతో మొత్తం 20,494 ఎకరాలు రెండో విడతలో సేకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలోనే రెండో విడత ల్యాండ్‌పూలింగ్ నోటిఫికేషన్ వెలువడనుంది. 70,000 ఎకరాల రాజధానిభవిష్యత్తు రూపురేఖలు గతంలో మొదటి విడతలో ల్యాండ్‌పూలింగ్ ద్వారా రైతుల నుంచి ఇప్పటికే 34,000 ఎకరాలు సమీకరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు రెండో దశ సేకరణతో పాటు, అదనంగా 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని సీఆర్డీఏకి అప్పగించే అవకాశం ఉంది. ఈ విధంగా, అమరావతి ప్రాజెక్టుకు మొత్తం 70,000 ఎకరాల విస్తీర్ణం సిద్ధమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికాబద్ధ రాజధాని నిర్మాణ ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. రైతుల పాత్రప్రగతి దిశలో కీలకం అమరావతి రైతులతో జరిగిన తాజా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన సందేశం ఇచ్చారు. రాజధాని నిర్మాణానికి రైతుల సహకారం మూల స్తంభమని, ఐక్యతతో ముందుకు రాకపోతే అమరావతి కేవలం మున్సిపాలిటీ స్థాయిలోనే మిగిలిపోతుందని హెచ్చరించారు. చిన్న విషయాలకైనా సోషల్ మీడియాలో వివాదాలు సృష్టించడం అభివృద్ధి సాధనను అడ్డుకుంటుందని అభిప్రాయపడ్డారు. జేఏసీల మధ్య ఐకమత్యం లోపిస్తే, అభివృద్ధి లక్ష్యాలు దెబ్బతింటాయని గుర్తు చేశారు. అందువల్ల అన్ని రైతులు ఒకే వేదికపై నిలబడి అమరావతి అభివృద్ధి కమిటీగా పనిచేయాలని సూచించారు.

**అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమా?**

రెండో దశ భూసేకరణ నిర్ణయం అమరావతి నిర్మాణానికి వేగం అందించే అవకాశం ఉంది. దీని ద్వారా అంతర్జాతీయ ప్రమాణాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన విస్తృత స్థలం ప్రభుత్వం చేతుల్లోకి రావచ్చు. ఒకవైపు పెట్టుబడిదారులను ఆకర్షించే మార్గం సుగమమవుతుండగా, మరోవైపు రాజధాని రూపకల్పన స్పష్టతతో ముందుకు సాగే అవకాశం ఏర్పడింది. అమరావతి అభివృద్ధి సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, తాజా చర్యలు పునరుత్తేజం నింపుతున్నాయి. ప్రభుత్వ సంకల్పం, రైతుల సహకారం, ప్రజల మద్దతు ఈ మూడు సమన్వయమైతే, అమరావతి నిజంగా అంతర్జాతీయ నగరంగా రూపుదిద్దుకోవడం దూరంలో లేని లక్ష్యంగా మారవచ్చు.

# పిన్నెల్లి సోదరుల పాపం పండింది

పిన్నెల్లి సోదరులపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. బడుగు, బలహీన వర్గాలను హింసించి, హతమార్చి ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసిన నరహంతకులు పిన్నెల్లి సోదరులని ఆరోపించారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కళ్లు నెత్తికెక్కేలా పేట్రేగిపోయిన అరాచక శక్తి పిన్నెల్లి కుటుంబమని విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని రావణకాష్ఠంలా మార్చి, తాలిబన్ల వలె ప్రతిపక్షాలు, ప్రజలపై దారుణ దమనకాండకు తెగబడ్డ దౌర్జన్యకారులని తీవ్రంగా విమర్శించారు. మాచర్ల నియోజకవర్గాన్ని ఆటవిక రాజ్యంగా, అరాచకాలకు అడ్డాగా మార్చుకున్నారని వ్యాఖ్యానించారు. సహజ వనరులన్నింటినీ దోచుకున్నారని, మాఫియాను నడిపించారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం లేకుండా నిర్మూలించాలన్నట్టుగా బరితెగించారని మండిపడ్డారు. ఎందరో తెదేపా కార్యకర్తలు దారుణ హత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అండతో వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుని పేట్రేగిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచర్లలో గత ఐదేళ్లలో పిన్నెల్లి రాజ్యాంగం, చట్టమే అమలైందని, అక్రమ వ్యాపారాలు, భూదందాలు, గనుల అక్రమ తవ్వకాలతో పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను ధ్వంసం చేశారని, సీఐపైనే హత్యాయత్నం చేసి బరితెగించారని అన్నారు. ఐదేళ్ల పాటు మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాలను తమ వ్యక్తిగత జాగీరుగా మార్చుకుని, బడుగు బలహీన వర్గాల ప్రజల గొంతు నొక్కి, రక్తం తాగిన ఈ ఇద్దరు నరరూపరాక్షసులు ఈ రోజు చట్టం ముందు అడ్డంగా దొరికిపోయారని అన్నారు. వంద గొడ్లు తిన్న రాబందు ఒక్క గాలివానకు నేలకూలిందన్న సామెత పిన్నెల్లికి అతికినట్లుగా సరిపోతుందని ఆయన అన్నారు. "చేసిన పాపాలు ఊరికే పోతాయా. సుప్రీంకోర్టు నిన్న పిన్నెల్లి సోదరులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. ఇక వీళ్లకు జైలు శిక్ష తప్పదు. మాచర్ల ప్రజలు ఐదేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయం దగ్గరలోనే ఉంది" అని బ్రహ్మానందరెడ్డి అన్నారు.

# 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు. పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం
చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టిక్కెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

## తొలివిడత భూముల్లో అభివృద్ధి చేయకుండా
# రెండో విడత సేకరణ ఎందుకు

- మొదటి పేజీ తరువాయి
ఇక్కడ 2500 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు.
రాజధాని భూములపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అనుమానాలను నివృత్తి చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. రెండో విడత భూసేకరణను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణం విభజన హామీలో భాగమని, అది కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి రాష్ట్రానికి వచ్చినప్పుడు నిధులు అడగకుండా శాలువాలు కప్పి సన్మానాలు చేయడం ఏంటని ఆమె ప్రభుత్వాన్ని విమర్శించారు.

# ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ

- మొదటి పేజీ తరువాయి
అంగీకరించింది. అతడి రెండో విడత కస్టడీ నేటితో ముగిసింది. పోలీసుల విచారణలో అతడు పలు ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. ఐ-బొమ్మ పూర్తి పేరు ఇంటర్నెట్ బొమ్మ అని తెలిపాడు. విశాఖలో సినిమాను బొమ్మ అని పిలిచేవారని అందుకే ఆ పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో పైరసీ వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలనుకున్నప్పటికీ, డొమైన్‌లో సాంకేతిక సమస్య కారణంగా 'ఎల్' అక్షరాన్ని తొలగించి 'బప్పం'గా మార్చినట్లు వెల్లడించాడు. ఐ-బొమ్మ రవి రెండో విడత కస్టడీ ఈరోజుతో ముగిసింది.
ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజుల పాటు ప్రశ్నించి, కీలక విషయాలను రాబట్టారు. పైరసీకి సంబంధించిన అడ్వాన్స్‌డ్ సాంకేతికత గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాలు టెలిగ్రామ్ నుండి తీసుకున్నవేనని చెప్పాడు. కస్టడీ ముగియడంతో పోలీసులు అతడిని కోర్టులో హాజరుపరిచారు.

# విశాఖ కేజీహెచ్‌లో అగ్ని ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి
పొగలు అలుముకోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పొగ కారణంగా కొందరు ఊపిరాడక ఇబ్బంది పడ్డారు. ప్రమాదాన్ని గమనించిన ఆసుపత్రి సిబ్బంది వెంటనే స్పందించి అగ్నిమాపక విభాగానికి సమాచారం అందించారు. అదే సమయంలో వార్డులో చికిత్స పొందుతున్న 45 మంది రోగులను హుటాహుటిన వేరొక బ్లాక్‌కు సురక్షితంగా తరలించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ ఈ విషయాన్ని ధృవీకరించారు.
ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ఏసీలో షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా భావిస్తున్నారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెను ముప్పు తప్పిందని రోగులు, వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే, కేజీహెచ్‌లో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతుండటంపై రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వీధిపోటు, వాస్తు సమస్యలకు చెక్..

- మొదటి పేజీ తరువాయి
రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్లాట్ల కేటాయింపులో సమస్యలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్ల పునరుద్ధరణ వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు. సమావేశం అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాజధాని పరిధిలో 1286 ప్లాట్లకు వీధిపోటు సమస్యలు ఉన్నాయని, మరో 156 మంది రైతులు వాస్తుపరమైన కారణాలతో అసంతృప్తిగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిలిచిపోయిన హెల్త్ కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లంక భూముల సమస్యలను మిగతా భూముల నుంచి వేరు చేసి, కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు.
మంత్రి నారాయణ మాట్లాడుతూ.. జరీబు-నాన్ జరీబు, గ్రామకంఠం
భూముల సమస్యలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. వచ్చే కేబినెట్‌లోనే అసైన్డ్, లంక భూముల సమస్యలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్లు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతి రెండు వారాలకు ఒకసారి వారితో సమావేశమవుతామని త్రిసభ్య కమిటీ ప్రకటించింది.

## బ్రేక్ ఫాస్ట్ భేటీలో ఏం చర్చించలేదు: సిద్ధరామయ్య,
# ఇంకొంతకాలం వేచి చూస్తా: డీకే శివకుమార్

- మొదటి పేజీ తరువాయి
కానీ ఏ విషయంపై చర్చించలేదని ఆయన వ్యాఖ్యానించారు. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకు ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందని ఆయన వెల్లడించారు. బీజేపీ, జేడీఎస్ పార్టీలు తమపై అసత్య ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే శివకుమార్ ఉమ్మడిగా ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైన ప్రధానంగా దృష్టి సారించిందని అన్నారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. అనంతరం డీకే శివకుమార్ మాట్లాడుతూ కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో
కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని అన్నారు. అధిష్ఠానం ఏం చెప్పినా మేమంతా అనుసరిస్తామని పేర్కొన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. నాయకత్వం విషయంలోనూ అధిష్ఠానానిదే తుది నిర్ణయం అన్నారు. పార్టీ పెద్దలు తనను ఇంతకాలం వేచి ఉండమని చెప్పారని, అందుకే వేచి చూశానని, ఇంకొంతకాలం కూడా వేచి ఉండటానికి సిద్ధమేనని స్పష్టం చేశారు.

# హిందూపురంలో బ్రాహ్మణి పర్యటన..

- మొదటి పేజీ తరువాయి
మంత్రి నారా లోకేశ్ సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి అన్నారు. ఆమె హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఉపకరణాలను అందజేశారు.
ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ, "హిందూపురం అంటే నందమూరిపురం. మా తాత నందమూరి తారకరామారావు, పెదనాన్న హరికృష్ణ, తండ్రి బాలకృష్ణ ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహించారు. దీన్ని బట్టి నందమూరి కుటుంబానికి ఈ నియోజకవర్గంతో ఎంత బలమైన బంధం ఉందో అర్థం చేసుకోవచ్చు" అని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధికి హెరిటేజ్ సంస్థ తన సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను నేర్చుకుని, ఉన్నత స్థానాలకు ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని ఆమె ఆకాంక్షించారు. పర్యటనలో భాగంగా చిలమత్తూరు జూనియర్ కళాశాల, లేపాక్షి మండలం కుర్లపల్లి, హిందూపురం మండలం పూలకుంటలోని ప్రభుత్వ పాఠశాలలను ఆమె సందర్శించారు. లేపాక్షి నవోదయ పాఠశాలలో హెరిటేజ్ సంస్థ ఏర్పాటు చేసిన సోలార్ గీజర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆమెకు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కస్టమర్‌లా జ్యువెలర్స్ దుకాణంలోకి వచ్చి.. మూడు గోల్డ్ చైన్‌లు దొంగిలించాడు!



ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్ జిల్లాలో ఒక వ్యక్తి సూటు, బూటు వేసుకుని వచ్చి బంగారం దుకాణంలో కొనుగోలు పేరుతో బంగారు గొలుసులు దొంగతనం చేశాడు. ఈ ఘటన బదౌన్‌లోని ఒక బంగారం దుకాణంలో చోటుచేసుకుంది. ఖరీదైన దుస్తులతో బంగారం దుకాణంలోకి వచ్చి చోరీ చేసిన ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. నిన్న ఉదయం 11.30 గంటల సమయంలో సదర్ కొత్వాలి ప్రాంతంలోని హల్వాయి చౌక్‌లో ఉన్న జుగల్ కిషోర్ ప్రహ్లాది లాల్ జ్యువెలర్స్ దుకాణంలోకి ఒక వ్యక్తి ప్రవేశించాడు. నలుపురంగు జీన్స్, నలుపు రంగు కోటు, బూట్లు వేసుకున్న అతడు బంగారు గొలుసులు చూపించమని దుకాణంలోని యజమానిని అడిగాడు. యజమాని, సిబ్బంది పలు రకాల డిజైన్ బంగారు గొలుసులను అతడికి చూపించారు. అతను బంగారు గొలుసుల గురించి సిబ్బందిని అడుగుతున్న సమయంలోనే మరికొంతమంది ఆ దుకాణంలోకి వచ్చారు. దుకాణ యజమాని, సిబ్బంది దృష్టి ఇతరుల వైపు ఉండటాన్ని గమనించిన సదరు వ్యక్తి బాక్సులోని మూడు బంగారు గొలుసులను తీసుకుని, పక్కనే కూర్చున్న మహిళను తోసుకుని వేగంగా బయటకు పరుగు పెట్టాడు. అవాక్కైన యజమాని, సిబ్బంది అతనిని పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ దొరకలేదు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. జ్యువెలరీ దుకాణంలోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. బంగారు గొలుసులను దొంగిలించి పారిపోయిన నిందితుడిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఎస్సై ఉద్యోగానికి రాజీనామా

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ సూర్యాపేట జిల్లాలో ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక ఎస్సై స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఆయన పదవీ కాలం మరో ఐదు నెలలు ఉండగానే ఎన్నికలు రావడంతో, స్వగ్రామంలో పోటీ చేయాలనే ఆకాంక్షతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.
కోదాడలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పులి వెంకటేశ్వర్లు తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. కోదాడ మండలం పరిధిలోని ఆయన స్వగ్రామం గుడిబండలో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాజకీయ పదవుల కోసం ప్రభుత్వ ఉద్యోగులు తమ అవకాశాలను బట్టి రాజీనామాలు చేయడం సాధారణంగా చూస్తుంటాం. ఎంతోమంది ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు సైతం తమ పదవులకు రాజీనామా చేసి, తమకు నచ్చిన రాజకీయ పార్టీలలో చేరి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతున్నారు లేదా నామినేటెడ్ పదవులు పొందుతున్నారు. మరికొందరు ఉద్యోగ విరమణ అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# స్వమిత్వ సర్వేను వేగవంతం చేసి డిసెంబర్ 2లోపు పూర్తి చేయండి: కలెక్టర్ షణ్మోహన్ ఆదేశాలు



కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 29:జిల్లాలో స్వమిత్వ సర్వే పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం అధికారులను ఆదేశించారు.ఆయన క్యాంపు కార్యాలయం నుంచి అన్ని మండలాల తహశీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్న వీడియో కాన్ఫరెన్స్‌లో సర్వే పురోగతిని సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి యాజమాన్య హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకాన్ని ప్రవేశ పెట్టిందని,జిల్లాలో 217 రెవెన్యూ గ్రామాలను గుర్తించారని తెలిపారు. ఇప్పటివరకు గ్రౌండ్ ట్రూతింగ్ 99 శాతం, వెక్టరైజేషన్ 65 శాతం పూర్తయ్యాయని వెల్లడించారు. రాబోయే డిసెంబర్ 2 నాటికి వెక్టరైజేషన్‌ను తప్పనిసరిగా 100 శాతం పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.సర్వే,రెవెన్యూ, పంచాయతీ శాఖలు సమన్వయం తో పనిచేయాలని సూచించారు. తక్కువ పురోగతి కనబరిచిన మండలాల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జూమ్ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు, కె.శ్రీరమణి, ఏడీ సర్వే కె.శ్రీనివాసరావు, అన్ని మండలాల తహశీల్దార్లు, మండల-గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## పిల్లల్లో దాగిన సృజనాత్మకత ను వెలికి తీస్తున్న గోదావరి బాలోత్సవం



### మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్,29**
పిల్లల్లో నిగూఢంగా దాగిన అనేక రకాల సృజనాత్మక శక్తులను బయటపెడితే సమాజంలో అత్యున్నత కళాకారులుగా, క్రీడాకారులుగా, దేశ నాయకులుగా వారు ముందుకు రావడానికి అవకాశం వస్తుందని
రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక ఎస్ కే వి టి స్కూల్ లో శనివారం పండుగ వాతావరణంలో జరుపుకుంటున్న బాలోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గోదావరి బాలోత్సవం కమిటీ ఆద్వర్యం లో జరుగుతున్న ఈ సభ లో మంత్రి మాట్లాడుతూ, పిల్లలు సరైన మార్గంలో నడుస్తున్నారా లేదా వారికి సరైన మార్గదర్శనం అందుతుందా లేదా అన్నది పరిశీలించాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలో కళల పట్ల, సాత్విక ఆలోచనల్లో ఆల్ రౌండ్ పర్సనాలిటీ డెవలప్ చేసుకోవడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.
సరైన సమయంలో సరైనటువంటి రీతిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్న తులసిని అభినందనలు తెలిపారు.
ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే పిల్లలు అందరూ ఒకే వేదికపైకి వచ్చి కలిసి మెలిసి మాట్లాడుకుంటే భవిష్యత్తులో వారి వ్యక్తిత్వం మరింత వికసిస్తుందన్నారు. పిల్లలు చదువుకుని ఉద్యోగాలకు ప్రతి పాఠశాలలో జరిగే కార్యక్రమాలతో పాటు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తి బయటికి వస్తుందన్నారు. వకృత్వం, వ్యాసరచనం, ఏక పాత్రాభినయం, ఈ బాలోత్సవం ఇప్పుడు ముచ్చటగా మూడవ పర్యాయం, ఇది నిరంతరం కొనసాగాలన్నారు.



## ఈనెల 5 న మెగా మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు

### మంత్రి కందుల దుర్గేష్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 29**: తూర్పు గోదావరి జిల్లాలో డిసెంబర్ 5న విద్యాశాఖ ఆధ్వర్యంలో "మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.
అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తో కలిసి విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 956 పాఠశాలల్లో (ప్రాథమిక -711, ప్రాథమిక ఉన్నత -59, ఉన్నత 186) మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం కార్యక్రమంలో జిల్లా మొత్తం 93,399 మంది విద్యార్థులు, 2,00,000 మందికి పైగా తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. , "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులను ఒక వేదికపైకి తీసుకువచ్చి, పాఠశాల-సమాజ అనుసంధానాన్ని మరింత బలపరిచేలా కార్యక్రమాలు రూపొందించడం జరుగుతోందన్నారు.
రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో విశాఖపట్నంలో మెగా పేరెంట్-టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తూర్పుగోదావరిలో డిసెంబర్ 5న జరగబోయే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ ను ప్రతి పాఠశాలకు చెందిన తల్లిదండ్రులు, విద్యార్థులు విజయవంతం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపు ఇచ్చారు. కార్పొరేట్ స్కూల్‌లకు పరిమితమైన పేరెంట్%-%టీచర్ సమావేశాన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ నిర్వహించడం లక్ష్యాలను సాధించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మెగా పేరెంట్%-%టీచర్ మీటింగ్ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, పాఠశాలల విద్యా ప్రమాణాల పెంపు, తల్లిదండ్రుల భాగస్వామ్యం మరింత విస్తరించడం సాధ్యమని పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, ప్రాజెక్టుల ప్రదర్శనలు, ప్రత్యేక ఆహార కార్యక్రమాలు విద్యార్థుల అభ్యసనాన్ని బలపరిస్తాయని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ, తరగతి ఉపాధ్యాయులతో వ్యక్తిగత అంచనా చర్చలు, విద్యార్థుల క్రీడా కిట్లు, జాదూ పితారా కిట్లు, సైన్స్ ప్రాజెక్టులు, ఇన్‌స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, సభ్యులు పూర్వ విద్యార్థులు పాల్గొనవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం 108 అంబులెన్స్ ఇబ్బందులు..

# రెండు నెలలుగా "తోసుకు" వస్తున్నారు



**రావులపాలెం పెన్ పవర్ నవంబర్ 29:**రావులపాలెం ప్రాంతంలో అత్యవసర సేవలు అందించాల్సిన 108 అంబులెన్స్ గత రెండు నెలలుగా సక్రమంగా పనిచేయక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. అంబులెన్స్ బ్యాటరీ పూర్తిగా డౌన్ కావడంతో వాహనం స్టార్ట్ కావడం లేదు. అత్యవసర కాల్ వచ్చినప్పుడల్లా సిబ్బంది, స్థానికులతో కలిసి అంబులెన్స్‌ను తోసి స్టార్ట్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రమాదం జరిగిన వెంటనే స్పందించాల్సిన ఈ కీలక సేవ ఇలాంటి చిన్నపాటి లోపాలు కారణంగా నిలిచిపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. సాధారణ వాహనాలకైనా వచ్చిన సమస్యలు వారం-పది రోజుల్లో పరిష్కరించవచ్చు. అయితే ప్రాణాలను రక్షించాల్సిన అత్యవసర వాహనం రెండు నెలలుగా ఇదే సమస్యతో కష్టాలు పడుతుండటం వ్యవస్థలో నిర్లక్ష్యాన్ని సూచిస్తున్నదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అంబులెన్స్‌కు కొత్త బ్యాటరీ ఏర్పాటు చేసి, ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## చోరీలపై ప్రత్యేక దృష్టిపెట్టిన జగ్గంపేట పోలీసులు





- **176గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**
- **జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందనలు**

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 29:** ఇటీవల బంగారు ఆభరణాల చోరీలు పెరగడంతో జగ్గంపేట పోలీసులు వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. దీనిలో భాగంగా అంతర్ జిల్లా మహిళా దొంగల ముఠాను శనివారం అరెస్టు చేసి సుమారు రూ.20లక్షలు విలువ కలిగిన 176గ్రాముల బంగారు ఆభరణాలను జగ్గంపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. ఈనెల 23న వి.దేవీ అనే మహిళ అన్నవరం నుంచి జగ్గంపేట ప్రయాణంలో బ్యాగులోని 95 గ్రాముల హారం, రెండు నెక్లెస్లు చోరీకి గురయ్యాయి. అలాగే ఈనెల 24న ఆర్.కుమారి అనే మహిళ ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద 11 గ్రాముల జత ముత్యాలు, చెవిదిద్దులు, రింగ్, ఈనెల 19న లెనిన్ బస్టాప్ వద్ద 55 గ్రాముల బంగారం, తుని టౌన్లో ఈనెల 23న 15 గ్రాముల బంగారం చోరీకి గురైందన్నారు. శనివారం పెద్దాపురం ఎస్ డి పివో శ్రీహరిరాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్ తదితరుల బృందం అంతర్ జిల్లా మహిళా దొంగల గ్యాంగ్ ను అరెస్టు చేశారు. గేరక వరలక్ష్మి, మరసాని సత్యవేణిని అదుపులోకి తీసుకుని జగ్గంపేట, తుని, గవర్నర్ పేట తదితర నాలుగు కేసులకు సంబంధించిన మొత్తం 176 గ్రాముల బంగారు ఆభరణాలు వారి వద్దనుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల విచారణలో నింధితులను అరెస్టు చేయడంలో ప్రత్యేక పాత్ర పోషించిన సీఐ వైఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు, కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్, పీసీ జైరామ్, జగ్గంపేట, కిర్లంపూడి పోలీసు బృందాన్ని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ అభినందించారు.

## మండపేట, రాయవరం, కపిలేశ్వ రపురం మండలాల బదిలీ పై అభ్యంతరాలను తెలపాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 29:**రాష్ట్ర రెవెన్యూ శాఖ వెలువరించిన ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన కొన్ని మండలాల పునర్ వ్యవస్థీకరణకు ప్రభుత్వం ప్రతిపాదనలు ప్రకటించిందనీ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. పరిపాలన, ప్రజా సేవల మెరుగుదల , ప్రాంతీయ అభివృద్ధి దృష్ట్యా మండపేట, రాయవరం, కపిలేశ్వ రపురం మండలాలను కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ నుండి తూర్పు గోదావరి జిల్లాలోని రాజమ హేంద్రవరం రెవెన్యూ డివిజన్‌కు బదిలీ చేయడానికి ప్రభుత్వం ముందస్తు నోటీసు జారీ చేసిందన్నారు. ఈ ప్రతిపాదిత మార్పులపై సంబంధిత ప్రజలు తమ అభ్యంతరాలు, సూచనలు వ్రాతపూర్వకంగా తెలపాలన్నారు. అభ్యంతరాలు ఆంగ్లం లేదా తెలుగులో 30 రోజుల్లోగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపలన్నారు.
వాటిని ప్రభుత్వం పరిశీలిస్తుందని,
ఈ మేరకు ప్రజలు తమ సూచనలను పంపి సహకరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు.

# తాడేపల్లిగూడెం స్పిరిట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29:** తాడేపల్లిగూడెం స్పిరిట్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాల భాగంగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 7వ వార్డు వివేకానంద విగ్రహం సమీపంలో గల మున్సిపల్ హైస్కూల్‌లో చదువుతున్న బాలబాలికలకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్‌తో పాటు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా స్పిరిట్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు %ాఅ%. పెదప్రోలు వెంకటాచార్యులు (భాస్కర్) మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు. తమ క్లబ్ సేవా కార్యక్రమాల కొనసాగింపులో పేద మరియు అవసరమైన విద్యార్థులకు సహాయం అందిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ %ాఅ%. అడ్డు రంజిత్, ట్రెజరర్ %ాఅ%. అప్పన వెంకట సత్య రమేష్ కుమార్, %ాఅ%. బత్తుల ప్రసాద్, %ాఅ. ఐతీ. జష్ట్ర%. సురేంద్ర కుమార్, %ాఅ%. వట్టిపోలు రాము, %ాఅ%. నూకల నాగమల్లేశ్వరరావు, %ాఅ%. తిరుమల పాండురంగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, టీచర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అమ్మపాలెం గ్రామంలోప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం





**ఏలూరు నవంబర్ 29 పెన్ పవర్ :** దెందులూరు ఎమ్మెల్యే ఆదేశాలకు అనుగుణంగా నియోజకవర్గంలోని, పెదవేగి మండలం, అమ్మపాలెం గ్రామంలో శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ప్రతి శనివారం ( ప్రభుత్వ సెలవు అయితే ముందు రోజు శుక్రవారం) నాడు సచివాలయం పరిధిలోని గ్రామ స్థాయి అధికారులు, స్థానికంగా ఉండే అంగన్వాడీ, డ్వాక్రా, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, పంపు ఆపరేటర్లు,పంచాయతీ స్విపర్లు, క్లాప్ మిత్రలు తో ప్రతి ఒక్కొక్క వార్డులను క్లస్టర్స్ గా విభజించుకొని టీం లుగా ఏర్పాటు అయ్యి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమలలో భాగంగా డ్రైనేజీ లలో సిల్ట్ తీసి గార్బేజ్ తొలగించడం గ్రామపంచాయతీ కార్యదర్శి రవి కిషోర్ తెలిపారు. ప్లాస్టిక్ ఎక్కడ ఉన్న తొలగించడం డ్రెయిన్స్ లో దోమలు ప్రబ్లకుండా మాలదియాన్, ఎబ్బేట్ ద్రావణని పిచికారీ చేపించుట,సున్నం,బ్లీచింగ్ చల్లించుట వంటి కార్యక్రమలు నిర్వహించారు. స్థానిక నాయకులు వైస్-సర్పంచ్ చందు.గంగాధరావు, పోలిశెట్టివీరయ్య,పామర్తి శ్రీనివాసరావు సహకారంతో ఈ కార్యక్రమలు చేపట్టినట్టు పంచాయతీ కార్యదర్శి ఎన్. రవి కిషోర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో గుమస్తా ఎం. కామేష్, సిబ్బంది, స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొన్నారు.

# డిసెంబరు 14న శ్రీ ప్రజ్ఞ ట్రై ఇట్ పరీక్ష

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబరు 29:** జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారు రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ట్రై ఇట్ పరీక్ష ఈసంవత్సరం కూడా నిర్వహిస్తున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ తరగతి నుంచి వదవ తరగతి విద్యార్థులకు మూడు కేటగిరీల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. సబ్ జూనియర్స్ కి(3 నుంచి 5వ తరగతి) సిలబస్ జీకే, రీజనింగ్, జూనియర్స్ కి(6 నుంచి 8వ తరగతి) సిలబస్ జీకే, రీజనింగ్, అర్థమెటిక్స్, పదవ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సిలబస్ కు సంబంధించి 50మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష డిసెంబరు 14వతేదీన జగ్గంపేట ఎస్బీఐ బ్యాంకు వద్ద జేవీఆర్ భవన్ లోని శ్రీ ప్రజ్ఞ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో సబ్ జూనియర్స్, జూనియర్స్ కి ఉదయం 10.30గంటలకు, పదవతరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తారన్నారు. డిసెంబరు 21వతేదీన పాఠశాల క్యాంపస్ లో పదవతరగతి కేటగిరీలో ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5వేలు, సబ్ జూనియర్స్, జూనియర్స్ కేటగిరీలో ప్రథమ బహుమతి రూ.5116, 65శాతం ఫీజు తగ్గింపు, ద్వితీయ బహుమతిగా రూ.3116 నగదు అందిస్తారన్నారు. పరీక్ష రిజిస్ట్రేషన్ రూ.100 అని, డిసెంబరు 12వ తేదీలోపు ఆసక్తి కలిగిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7674066739, 9441791705 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించేది గ్రామీణ వైద్యులే..

రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే బత్తుల..







**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 29:** పల్లెల్లో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల ఆరోగ్య సంరక్షణ లో కీలకపాత్ర వహిస్తున్నది గ్రామీణ వైద్యులేనని,వీరి సేవలను ప్రభుత్వం వినియోగించుకునే విధంగా గ్రామీణ వైద్యుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ పీఎంపీ,ఆర్ఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో శనివారం రాజానగరం జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఆవరణలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కేజీ గోవింద రెడ్డి అధ్యక్షతన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల పాత్ర అనే అంశంపై ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ భారతదేశం లో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలందుతున్నాయంటే గ్రామీణ వైద్యుల వల్లనేనని,కనుక పీఎంపీలు,ఆర్ఎంపీలు ఎప్పటికప్పుడు అనుభవం గల వైద్యుల వద్ద వైద్య విధానాలు తెలుసుకుని మేలైన సేవలందించాలని కోరారు. జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు మాట్లాడుతూ అత్యవసర సమయాలలో బేసిక్ లైఫ్ సపోర్ట్ తో ప్రజల ప్రాణాలను కాపాడే గ్రామీణ వైద్యులే నిజమైన ప్రజా వైద్యులని అందుకు బేసిక్ లైఫ్ సపోర్ట్ పై పీఎంపీలు, ఆర్ఎంపీలు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని కోరారు.మాజీ ఎమ్మెల్సీ ఆంధ్రప్రదేశ్ పీఎంపీ, ఆర్ఎంపి జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు టీడీ జనార్దన్ మాట్లాడుతూ పీఎంపీలు,ఆర్ఎంపీ లు లేని సమాజాన్ని ఊహించలేమని,గ్రామీణ వైద్యులంటే సమాజంలో గౌరవం,ప్రతిష్ఠ ఉండేలా ప్రజలతో మమేకమై మేలైన వైద్య సేవలందించాలని, ప్రతి గ్రామీణ వైద్యుడు తమ పరిధిలోనే సేవలందించాలని సూచించారు.రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీ లు సమాజంలో మీ వైద్య సేవల పట్ల మంచి పేరు వచ్చేలా సేవలందించాలని సూచించారు.ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ పీఎంపీ,ఆర్ఎంపీలు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో పాల్గొని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలను జాగృతం చేయాలని కోరారు.పల్లెల్లో పీఎంపీ ల సేవలను కొనియాడారు.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు పేదలపాలిట దైవాలని అతి తక్కువ ఖర్చుతో,ఎల్లప్పుడూ వైద్య సేవలందించే పీఎంపీ, ఆర్ఎంపీల సేవలు అభినందనీయమని అన్నారు.ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సేవలను కొనియాడారు. ఈ ఆత్మీయ సమావేశానికి విచ్చేసినందుకు,ఇంతమంది గ్రామీణ వైద్యులను ఒకే వేదికపై చూడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పీఎంపీ, ఆర్ఎంపీల సమస్యలను ఆరోగ్య శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు.తొలుత జీఎస్ఎల్ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ జి తరుణ్ తో పాటు వైద్య బృందం నూతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసి గౌరవ సలహాదారు లంకదాసరి ప్రసాదరావు, జేఏసీ లీగల్ ఎడ్వైజర్ డాక్టర్ ఎన్ఎల్ రావు, రాష్ట్ర నాయకులు కంబాల బాబూరావు, రాజా సిద్దార్ధ,వీబీటీ రాజు,జి ప్రసాద్,కే గణపతి రావు, ఎమ్ఎన్ రాజు,తోరాటి ప్రభాకరరావు,ఉమ్మడి జిల్లా కన్వీనర్లు,కో కన్వీనర్లు మహమ్మద్ రఫీ,బళ్ళా శ్రీనివాసరావు, లంక సత్యనారాయణ,కొమ్మ శ్రీనివాసరావు, ధన్యుని కోటిబాబు,మీర్జా మౌళాలీ,పి దేవానందం,కోన సత్యనారాయణ,బి నాగేశ్వరరావు, జి శోభన్ బాబు,రెడ్డి వెంకటేశ్వరరావు ఎస్కె ఇమామ్,ఎమ్డీ తానీషా,వజ్రపు వినోద్ కుమార్, నేరేళ్ళ సత్యనారాయణ,కోన చిన్నారావు,పి చిన్ని,కుంచే వినోద్, ఏడుకొండలు,మల్నీడి వెంకటరాజు,కే నాగ మహేశ్వరరావు, కన్నాబత్తుల శ్రీనివాస్, టి సత్యానందం,ఎమ్వీవీ సత్యనారాయణ లతో పాటు అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# పదోతరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29.** స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో 'విజయ్ కేతనం' పదోతరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హాజరై స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 10వ తరగతిలో అత్యధిక శాతం ఉత్తీర్ణులు కావాలని లక్ష్యంతో నిపుణుల సలహాలతో ఈ మెటీరియల్‌ను సిద్ధం చేశామన్నారు. విద్యార్థులు ఈ పుస్తకంలోని పాఠ్యాంశాలను పూర్తిగా చదివి ప్రయోజనం పొందాలని సూచించారు.

ఎంపీటీసీ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ఎంఈడి, బిఈడి చేసిన అర్హత కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని విద్యా హబ్, క్రీడా హబ్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ హైస్కూల్ గ్రౌండ్‌ను రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అన్ని రకాల క్రీడా సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామనీ, ఇక్కడి నుంచే విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, టైలర్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి, ఎన్.వి. సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి %+ఎఖ% మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ ఏ. సుబాబు, డీఈఓ, ఎంఈవోలు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలవరం జిల్లా గా ప్రకటించడంపై చింతూరు జనసేన నాయకుల హర్షం



**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 29:** పోలవరం గా ప్రకటించిన నేపథ్యంలో చింతూరు మండలం జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. చింతూరు కేంద్రంలో జరిగిన జనసేన కీలక నాయకుల సమావేశం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంపచోడవరంను జిల్లా కేంద్రంగా 12 మండలాలతో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కోణిదల పవన్ కళ్యాణ్‌లకు గిరిజన ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. అలాగే ఈ ప్రక్రియలో ప్రముఖ పాత్ర పోషించిన ఎమ్మెల్యే మిరియాల శిరీష కృషిని నాయకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు తీగల రవి, ప్రధాన కార్యదర్శులు బేడే సతీష్, కారం దుర్గరావు, సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, మండల నాయకురాలు మిడియం రమణమ్మ, మండల యూత్ నాయకులు మల్లిపూడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు నా సహాయం ఎప్పుడూ ఉంటుంది

- అగ్ని ప్రమాద బాధిత గిరిజన కుటుంబానికి జె.కె.సి.టి చైర్మన్ జమాల్ ఖాన్ సాయం
- ఇల్లు నిర్మాణ సామాగ్రి 5,000 నగదు అందజేత






**చింతూరు, పెన్ పవర్ నవంబర్ 29:** పేగ పంచాయతీ నర్సంగపేట గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో గిరిజన కుటుంబానికి చెందిన మడకం దూలయ్య ఇంటి మొత్తం మంటల్లో దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న జె.కె.సి ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ జమాల్ ఖాన్ శనివారం ఉదయం హుటాహుటిన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దూలయ్యకు జరిగిన నష్టాన్ని పరిశీలించిన అనంతరం, ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు, ఇనుప పైపులు మరియు తక్షణ అవసరాల నిమిత్తం 5,000 నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే, సోడి శ్రీను తల్లి మరణించిన నేపథ్యంలో ఆ కుటుంబానికి కూడా 5,000 ఆర్థిక సహాయం అందించారు. అగ్ని ప్రమాదంలో ఇంటి సామాగ్రి, బట్టలు, విలువైన పత్రాలు పూర్తిగా దగ్ధమవడంతో తీవ్ర నష్టం సంభవించింది. ఈ పరిస్థితిలో గ్రామస్తులకు ధైర్యం చెబుతూ మీకు నా సహాయం ఎప్పుడూ ఉంటుంది అంటూ జమాల్ ఖాన్ భరోసా ఇచ్చారు. జమాల్ ఖాన్ చేసిన సేవలను గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చిట్టిబాబు, రఘు, సత్యం, రఫీ, వ్యవసాయ కమిటీ సభ్యుడు సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బలుసులమ్మ జాతర నిమిత్తం అమ్మవారికి వెల్లువెత్తుతున్న విరాళాలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29:** తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ బలుసులమ్మ తల్లి అమ్మవారి జాతర ఏర్పాట్ల కోసం విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. అమ్మవారి సేవ కోసం పలువురు నాయకులు, భక్తులు విరాళాలను ప్రకటించారు.
జాతర కార్యక్రమం కోసం 50 గ్రాముల బంగారం, రూ. 1,11,116/- విరాళాన్ని ప్రకటించినట్లు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు.
రూ. 2,01,116/- విరాళాన్ని తాడేపల్లిగూడెం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి ఈతకోట తాతాజీ ప్రకటించారు.
మాజీ కౌన్సిలర్, జనసేన నాయకుడు పాలూరి వెంకటేశ్వరరావు రూ. 1,00,000/- విరాళాన్ని ప్రకటించారు.
బీజేపీ నాయకులు నరిసే సోమేశ్వరరావు రూ. 1,01,116/-,
శ్రీరంగం సత్యనారాయణ రూ. 1,01,116/-,
దారపురెడ్డి శ్రీనివాస్ రూ. 25,000/-
మట్టా రామకృష్ణ రూ. 25,000/- విరాళాలుగా ప్రకటించారు.
జాతర సమయంలో జరిగే రెండు శుక్రవారాల అన్నసమారాధన కార్యక్రమం పూర్తి ఖర్చును పైబోయిన కుటుంబ సభ్యులు భరించనున్నట్లు కార్యక్రమంలో వెల్లడించారు.
తాడేపల్లిగూడెం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బలుసులమ్మ అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు కోరారు.

# ఆదిత్య మహిళా, పి.జి. డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలు, లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 29**: స్థానిక ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ వాడకం లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎన్.ఎస్.ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నబీ సమాజంలో జరుగుతున్న ప్రమాదాల కారణాలను వివరించారు. అత్యాశతో, సైబర్ నేర గాళ్ళ వల్ల మోస పోయే విధానాలను చెప్పారు. ఇంట్లో నూ, ఇరుగుపొరుగు ఆడ పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగించాలని తెలియజెప్పారు. ఈ జాగ్రత్తలు తీసుకోని కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని, లైంగిక వేధింపుల వల్ల, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ప్రేమ పేరుతో మోసం, అశ్లీల ఫోటోలతో బ్లాక్ మెయిల్ కు గురి చేసే దుర్మార్గుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహమ్మద్ నబీ హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వలన ఆ కుటుంబం యజమానిని కోల్పోయి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదు ర్కొంటుందన్నారు. లైసెన్స్ లేకుండా, ఒకే వాహనంపై ఐదా రుగురు,అజాగ్రత్తగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వంటి చర్యల వలన జరిగే నష్టాల పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నబీ తో పాటు కానిస్టేబుల్స్ బాలగంగాధర్, టి. గోపికృష్ణ, వెంకటేష్ లు పాల్గొన్నారు. ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్. పి.గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో డాక్టర్ బి హెచ్ వి రమాదేవి,పోలుకొండ సాయి,, శ్రీమతి ఆకుల శిరీష సహకరించారు. రెండు విషయాలపై అవగాహన సదస్సులు నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నబీ తదితర కానిస్టేబులను, ప్రోగ్రాం ఆఫీసర్లను, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణి కుమార్ ఎస్ కే ఎన్ రెహమాన్ డి రామకృష్ణ ఎం చంద్రశేఖర్ లు అభినందించారు.

# రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ



**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 29:** రాష్ట్రంలో రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ అన్నారు. శనివారం గంగవరం మండలం, లక్కొండ పంచాయతీ,పంద్ర పోట్టి పాలెం గ్రామంలో కూటమి నాయకులు మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, అధ్యక్షతన రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలు రైతును రాజు చేసే విధంగా ఐదు విధానాలు కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతన్నలందరికీ అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ వంటి పథకాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు .వ్యవసాయ రంగాన్ని ఆర్థిక పరంగా ముందుకు తీసుకొని రావాలని అవగాహన కల్పించారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పట్ల ఎక్కువ మక్కువ చూపుతున్నారని ప్రకృతి వ్యవసాయంపై ప్రజలందరూ అవగాహన చేసుకుని తక్కువ పెట్టుబడి తో ఎక్కువ రాబడినీ సంపాదించుకోవాలని ప్రకృతి శాఖ అధికారులను రైతుల వద్దకు వెళ్లి డెమో ద్వారా రైతులకు వివరించడం జరుగుతుందన్నారు. అలాగే రైతు వ్యవసాయానికి అవసరమయ్యే (పనిముట్లు )పరికరాలను అధికారుల ద్వారా రాయించుకోలన్నారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అగ్రికల్చర్ అసిస్టెంట్ సుష్మ , ప్రకృతి వ్యవసాయ మండల మోడల్ టీం లీడర్ శ్రీరామ్ , వారి సిబ్బంది నాగ మహేష్ రైతు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు ముందే అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలి




- గోదావరి పుష్కరాలు - 2027 ల సమీక్ష లో
- మంత్రి కందుల దుర్గేష్ , ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి

**రాజమహేంద్రవరం పెన్ పవర్, నవంబర్ 29**: గోదావరి పుష్కరాలు – 2027 ఏర్పాట్ల నేపథ్యంలో కలెక్టరేట్‌లోని పీజీ ఆర్ ఎస్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ప్రజా ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులతో విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని శాఖల నుంచీ పూర్తి స్థాయి హేతుబద్ధ నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు %–%2027 కోసం ముందస్తు ఏర్పాట్లు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర సమీక్ష జరిపామని తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పుష్కరాలకు భారీ స్థాయిలో సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కీలకమని, అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలతో సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారి వీరపాండియన్ ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిందని, కేబినెట్ సబ్ కమిటీ కూడా ఏర్పాటు చేశారన్నారు. పొరపాట్లకు అవకాశం లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టును పుష్కరాల నాటికి పూర్తి చేసి, భక్తులకు పర్యాటక ప్రాంతాలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.జిల్లాలో ప్రజా ప్రతినిధుల అభివృద్ధి పనులన్ని ప్రతిపాదనల్లో చేర్చాలని మంత్రి సూచించారు. పుష్కరాల రద్దీని ఎదుర్కొనే క్రమంలో నిడదవోలు రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చెయ్యాలని, ప్రత్యేక రైళ్లు ఆగేలా చూడాలని రైల్వే అధికారులకు సూచన చేశారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ, 2015 పుష్కరాలకు దాదాపు 5 కోట్ల మంది భక్తులు హాజరుకాగా, ఈసారి 7%–%8 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.ఇందుకు అనుగుణంగా రవాణా సదుపాయాలు, భోజనం, త్రాగునీరు, శానిటేషన్, భద్రత వంటి అంశాలలో ముందుగానే ప్రత్యేక వ్యూహాలు సిద్ధం చేయాలన్నారు. శాఖల వారీగా అంచనా నివేదికలు సిద్ధమైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపించి, నిధులు పొందేందుకు కృషి చేస్తామన్నారు. నిడదవోలు రైల్వే స్టేషన్లో రైళ్ళు నిలుపుదలపై ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలనీ పురంధరేశ్వరి అధికారులను ఆదేశించారు.
జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, 2015 పుష్కరాల నివేదికలను సమీక్షించి వాటి ఆధారంగా 2027 పుష్కరాలకు అవసరమైన ప్రతిపాదనలను హేతుబద్ధంగా ఆయా శాఖలు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. శాఖల వారీగా ప్రతిపాదనలు, అంచనా ఖర్చులు, దశల వారి అమలు ప్రణాళికలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్ వ్యవస్థ ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులు సూచనలు అనుసరించి ఘాట్‌ల అభివృద్ధి, మురుగునీటి పారుదల, శానిటేషన్ సిబ్బంది బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.
మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా 2015 పుష్కరాల్లో చేపట్టిన చర్యలు, ఈసారి చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఘాట్ మార్గాల విస్తరణ, రద్దీ అంచనాలు, నీటి నాణ్యత, తాత్కాలిక పార్కింగ్, శానిటేషన్, మొబైల్ కమాండ్ కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు పలు అంశాలను వివరించారు.
సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు – ఎమ్మెల్సీల సూచనలు :
కొవ్వూరు స్టేషన్‌లో ప్రధాన రైళ్లు ఆగేలా చర్యలు తీసుకోవాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు.
రియల్‌టైమ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ ను అమలు చేయాలని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
సూచించారు. ఆంధ్రా షుగర్, ఏపీ పేపర్ మిల్స్ కాలుష్య నియంత్రణ చర్యలు వేగవంతం చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి కోరారు.
ఘాట్‌లు, రహదారులు, తాగునీటి సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఇవ్వాలని సూచించారు. శానిటేషన్ సిబ్బందికి గౌరవభత్యం ఇవ్వాలని, మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగ్గా నిర్వహించాలని సోము వీర్రాజు అన్నారు.
నిధులు కేటాయింపుల పై 2026- 27 రాష్ట్ర, కేంద్ర బడ్జెట్ లో తగిన నిధులు ప్రతిపాదనకు మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి లు చొరవ చూపాలన్నారు.
ఉభయ గోదావరి జిల్లాలో చేపట్టవలసిన పనులను సమగ్ర ప్రతిపాదనల్లో చేర్చాలని ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖరం కోరారు.
అనంతరం మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మీడియాతో మాట్లాడుతూ, పుష్కరాల ఏర్పాట్లను ఉన్నత స్థాయిలో నిర్వహించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకుంటున్నారన్నారు. అధికారులకు రోడ్డు రవాణా, రైలు సేవలు, పారిశుధ్యం, నీటి నాణ్యత, రద్దీ నియంత్రణ, పర్యాటక సదుపాయాల , రవాణా సదుపాయాలు, దేవాలయాలు అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన, వంటి అంశాల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన నిధుల కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, డి ఆర్వో టి సీతారామ మూర్తి, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో లు రాణి సుస్మిత, ఆర్ కృష్ణ నాయక్, జిల్లా అధికారులు కె గోపినాథ్, ఎస్బివి రెడ్డి, వి శాంతామణి, కె బాలకృష్ణ, టి తిలక్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రేడు టొబాకో రైతుల సమస్యలు పరిష్కరించేలా చర్యలు



ఎంపీ పురందేశ్వరి హామీ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 29** టొబాకో బోర్డు అధికారులు, టొబాకో రైతులతో పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన వారి నివాసంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ధరల స్థిరీకరణ, మార్కెటింగ్ విధానాలు, వేలం కేంద్రాల్లో ఇబ్బందులు, నాణ్యత ప్రమాణాలు వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి , అధికారులు పాల్గొన్నారు. ఈ మేరకు రైతులు మాట్లాడుతూ, తొర్రేడు ఫ్లోర్ లో 2024 -2025 సంవత్సర పంట కాలానికి బ్లాక్ సాయిల్ పొగాకు అమ్మకానికి , ఒక్క బ్యారెన్ కి 35 క్వింటాలు పర్మిషన్ ఇచ్చిన్నారని, కానీ ఈ సంవత్సరం 2025-2026 సంవత్సరమునకు 21 క్వింటాలు కు మాత్రమే అమ్మకానికి అనుమతి ఇచ్చినారన్నారు, సౌత్ బ్లాక్ సాయిల్ రైతులకు 31 క్వింటాలు అనుమతి ఇచ్చారన్నారు. తొర్రేడు పొగాకు కొనుగోలు చేయటానికి ఏ కంపెనీ ముందుకు రావడం లేదని సాకుగా చెపుతున్నారన్నారు. గడిచిన 15 సంవత్సరాల నుంచి ఏ కంపెనీ బ్లాక్ సాయిల్ పొగాకుని కొంటామని ముందుగా ఏనాడు చెప్పలేదన్నారు. మార్కెట్ డిమాండ్ ను బట్టి అమ్మకాలు జరిగేవని, తమాషా నిష్పత్తి ని అనుసరించి తొర్రేడు ఫ్లోర్ కి 29 క్వింటాలు పర్మిషన్ ఇవ్వాలన్నన్నారు . తమకు బోర్డ్ అధికారులు తీరని నష్టం చేస్తున్నారన్నారు. సౌత్ బ్లాక్ సాయిల్ పొగాకు లో కన్నా తొర్రేడు బ్లాక్ సాయిల్ పొగాకు లో నికోటిన్ శాతం అధికముగ వున్నదని, గతంలో సి టీ ఆర్ ఐ వారు పరిశోధన చేసి నిరూపించారు. బ్లాక్ సాయిల్ పొగాకుకి డిమాండ్ లేదని పండించడం మానేయండని చెబుతున్నారన్నారు. బోర్డ్ ఎన్ ఎల్ ఎస్ పొగాకుని ప్రత్యేక లైన్ పెట్టి అమ్మడం వలన తాము ధరలో చాలా నష్టపోతున్నామన్నారు. ఈ సంవత్సరం నేరుగా దేవరపల్లి ఫ్లాట్ ఫామ్ 17 కి ఎన్ బి ఎస్ లైసెన్స్ మీద ఎన్ ఎల్ ఎస్ పొగాకు పండించే రైతుల లైసెన్స్ లను బదిలీ చేయమని విజ్ఞప్తి చేసారు. పై విషయాలపై సానుకూలంగా స్పందిస్తూ త్వరితగతిన సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మండల స్థాయి ఉపాధ్యాయులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్




**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 29:** మండల స్థాయి ఉపాధ్యాయులకు శనివారం మండల కేంద్రంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.
మగ ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ ఆటలు ఆడిస్తున్నారని తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ సాధించిన ఉపాధ్యాయులకు డివిజన్ కు తదుపరి జిల్లాకు ఆ తదుపరి స్టేట్ లెవెల్ గేమ్స్ ఆడించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ 1 శ్రీనివాస్, ఎంఈఓ 2 జగన్నాథరావు, సిఆర్పి ఆనందబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు అని తెలిపారు.

# తాడేపల్లిగూడెం గ్రామదేవత శ్రీ బలుసులమ్మ జాతరకు ముహూర్తం ఖరారు





**2026 మార్చి 12 నుంచి 27 వరకు కుంభమేళా**

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29:** తాడేపల్లిగూడెం గ్రామదేవత పురదేవత శ్రీ బలుసులమ్మ తల్లి అమ్మవారి జాతర నిర్వహణకు ముహూర్తం ఖరారైంది. 2026 మార్చి 12వ తేదీ నుండి మార్చి 27వ తేదీ వరకు కుంభమేళా వైభవంగా నిర్వహించనున్నట్లు శనివారం ఉదయం ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, భీమవరం మావుళ్ళమ్మ దేవస్థాన ఘనాపాటి సోమయాజులు, దేవస్థానం చైర్మన్ శ్రీరంగం అంజి ప్రకటించారు.
2014లో జరిగిన జాతర అనంతరం 12 సంవత్సరాల తర్వాత మళ్లీ అత్యంత వైభవంగా జరగబోతున్న ఈ మహోత్సవానికి జిల్లావ్యాప్తంగా భక్తులు, ప్రజలు విస్తృతంగా హాజరుకానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. మార్చి 12 గురువారం జాతర ప్రారంభం అవుతుందని, మార్చి 22వ తేదీన అమ్మవారికి నైవేద్యాలు, 27వ తేదీన భారీ కుంభం నివేదన, అన్నసమారాధనతో జాతర ముగుస్తుందని వారు ప్రకటించారు.
తాడేపల్లిగూడెం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరుతూ, బలుసులమ్మ జాతర వలన పట్టణంలో పండుగ వాతావరణం నెలకొని ఆడపడుచులకు, ప్రజలందరికీ శుభసమయాలు ప్రసాదిస్తుందని కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఈతకోట తాతాజీ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీరంగం అంజి, టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, ఆలయ ఈవో చంద్రశేఖర్, నరిసే సోమేశ్వరరావు, పైబోయిన రఘు, పైబోయిన వెంకటరామయ్య, మాక శ్రీనివాసరావు, పాలూరి వెంకటేశ్వరరావు, కాళ్ల గోపికృష్ణ, వత్తనపల్లి కాశి, పట్నాల రాంపండు, దాట్ల జగన్నాథరాజు, కళ్యాణం రామచంద్రరావు, నల్లగంచు రాంబాబు, అడ్డగర్ల సురేష్, కాకర్ల సుభద్ర, మద్దాల మణికంఠ, విజయ్, పాతూరు సతీష్, కర్రి సత్యనారాయణ, దాగారపు నాగు, ముఖేష్, అడ్డాల నరసింహారావు, ముత్యాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలకు ఏకైక మార్గం పోరాటమే!

**కొండమొదలు గిరిజనోద్యమ అమరులు కామ్రేడ్స్ కుంజం రాజులు, మడిం లక్ష్మయ్యల 42వ వర్ధంతి సభలో వక్తల పిలుపు**





**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 29:** ఏజెన్సీ గిరిజన సంఘం, రైతుకూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో కొండమొదలు గిరిజనోద్యమ అమరులు కామ్రేడ్స్ కుంజం రాజులు, మడిం లక్ష్మయ్యల 42వ వర్ధంతి సభ కొత్త కొండమొదలు ( నేలదోనెలపాడు ఆర్ అండ్ ఆర్ కాలనీ) లో శనివారం జరిగింది. మొదటగా అమరవీరుల స్థూపం వద్ద సీనియర్ గిరిజన ఉద్యమ నాయకులు కామ్రేడ్ ఇల్లా రామిరెడ్డి జెండా ఎగరవేసి నివాళులు అర్పించారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఝాన్సీ అమరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం జరిగిన వర్ధంతి సభకి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు మరియు కొండ మొదలు సర్పంచ్ వేట్ల విజయ అధ్యక్షత వహించారు. ఈ వర్ధంతి సభలో ఏజెన్సీ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ ఇల్లా రామిరెడ్డి మాట్లాడుతూ " కొండ మొదలు గిరిజన ఉద్యమం భూమి కోసం, అటవీ హక్కుల కోసం, ఆదివాసి హక్కులను సాధించుకోవడం కోసం సాగింది. ఈ పోరాట క్రమంలో 1982వ సంవత్సరంలో భూస్వాములు కుట్ర పూరితంగా పంటలు కోస్తున్న గిరిజనులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో కామ్రేడ్ కుంజం రాజులు, మడిం లక్ష్మయ్యలు అమరులయ్యారు. వారి యొక్క త్యాగ ఫలితంగా మన భూములు మనకు దక్కాయని, అనేక విజయాలు సాధించుకున్నామని, ఈ పునరావాసాన్ని సాధించుకోవడంలో, భూములు సాధించుకోవడంలో మన ఐక్యంగా నిలబడి మిగతా వారికి ఆదర్శంగా నిలిచామన్నారు. ఆ విధంగా ఇప్పుడున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఐక్యంగా పోరాటాలు చేయాలని, కుంజం రాజులు, మడిం లక్ష్మయ్యల పోరాట స్ఫూర్తితో మరింత సంఘటితంగా పోరాడటమే వారికిచ్చే నివాళన్నారు.

రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఝాన్సీ మాట్లాడుతూ "కామ్రేడ్ కుంజం రాజులు, మడిం లక్ష్మయ్యలు చనిపోయి 43 సంవత్సరాలు అయినా వారు ఏ భూమి కోసమైతే పోరాడి అమరులయ్యారో, అటువంటి భూమి కోసం, అటవీ హక్కుల కోసం, పునరావాసం కోసం ఇంకా మీరు పోరాడుతూనే ఉన్నారు, అయినప్పటికీ ఈనాటికీ ఇంకా కొండ మొదలు భూముల సమస్యలు ఇంకా పూర్తిగా పరిష్కారం చేయలేదని, మీరు పోరాటాలు చేస్తున్నారు కాబట్టే ఈ మాత్రమైనా భూములను సాధించుకొని, పునర్వాసాన్ని సాధించుకున్నారు. ఈరోజు అడవులు, అటవీ సంపద, భూములు, ఖనిజ సంపదను సామ్రాజ్యవాదులు, బహుళ జాతి కంపెనీలు, బడా పెట్టుబడిదారులు దోచుకొని పోవడానికి చాలా పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారు. దానిలో భాగంగానే సౌర విద్యుత్తు, గూగుల్ డేటా సెంటర్ లాంటివి ఏర్పాటు చేసి విశాఖ స్టీల్ ప్లాంట్ కి రోజంతా ఖర్చు అయ్యే కరెంటు, నీరు ఈ డేటా సెంటర్కు ఒక్క గంటలోనే ఖర్చు అవుతుందని, ఈ విధంగా సహజమైన నీటి వనరులను కాజేస్తున్నారని, అదేవిధంగా పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారు. కుంజం రాజులు, మడిం లక్ష్మయ్యల స్ఫూర్తితో ఈరోజు పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అర్థం చేసుకుని వాటికి వ్యతిరేకంగా మరింత ఐక్యతతో పోరాడాలన్నారు.

ఈ సభ లో స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు సి.విజయ, సైకాలజిస్ట్ మరియు జనసాహితి రాష్ట్ర కార్యదర్శి అరుణ, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వి. సత్యనారాయణ, రైతు కూలీ సంఘం(ఆ. ప్ర) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సహాయ కార్యదర్శి వంజం జోగారావు, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తాతి బుల్లబ్బాయి, మాజీ ఎంపీటీసీ మడి ముత్తెమ్మ%ొ%తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## జగన్ ఏ ప్రజా సమస్య పై పోరాడుతున్నారో

# తెలీయక ప్రజల సతమతం

- జగన్ ఈవీఎంతో కాకుండా బ్యాలెట్ తో గెలిచారా భరత్ ?
- మీడియా సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- 34మందికి రూ 25,37,483 సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల అందజేత



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 28:** జగన్ ఏ ప్రజా సమస్యపై పోరాడుతున్నారో రాష్ట్ర ప్రజలకు అర్థం కాక సతమతమవుతున్నారని , ఆయన తో పాటు వైసీపీ పార్టీ నేతల వ్యవహార శైలి కూడా ప్రజల్లో చులకన అవుతుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఎద్దేవా చేసారు. జగన్ ఎక్కడికి వెళ్లినా, చివరకు కోర్టుకి వెళుతున్నా సరే, కార్యకర్తలను సమీక రించుకుంటూ బల ప్రదర్శన దిగుతున్నారని ఆయన విమర్శించారు. స్థానిక తిలక్ రోడ్డు రెడ్డీస్ కన్వెన్షన్ హాల్ లో శనివారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, ప్రజలు బుద్ధి చెప్పినా ఇంకా మార్పు రాలేదని, ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇవ్వాలే తప్ప అడిగితే రాదన్నారు.

కష్టాల్లో ఉన్నవాళ్లను ఆదుకోవడం, విలువలతో కూడిన రాజకీయాలు చేయడం కూటమి ప్రభుత్వ విధానమని శ్రీనివాస్ (వాసు)స్పష్టం చేసారు. ఫేక్ వీడియోలు, అసత్య ప్రచారాలతో వైసిపి వాళ్ళు ఎన్నిచేసినా నగర ప్రజలు నమ్మే స్థితిలో లేరని వాసు అన్నారు. కోర్టులో ఫోటోలు ఎలా వస్తున్నాయని వైసిపి వాళ్ళు అడుగుతున్నారని, చంద్రబాబుని అన్యాయంగా అరెస్టు చేసి జైలులో అడుగుపెడుతున్నపుడు ఫోటో ఎలా బయటకు వచ్చిందని ఆయన నిలదీశారు.

మాట్లాడితే ఈవీఎం ఎమ్మెల్యే అంటు న్నారని, జగన్ ఈవీఎంతో కాకుండా బ్యాలెట్ తో నెగ్గారా అని భరత్ ని ప్రశ్నించారు. ఈవీఎంల పై ఢిల్లీ లో విమర్శించగలవా ఆయన సవాల్ చేసారు. గతంలో ఒక అధికారిణికి బంగారం బిస్కెట్లు పంపిన వ్యవహారాన్నీ సమయం వచ్చిన పుడు బయట పెడతామన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ నేటి రాజకీయ నేతలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. రూ. 100కోట్ల పెట్టుబడి తో ప్రయివేటు విమాన శిక్షణ కేంద్రంను తాను తీసుకొస్తున్నానని, ఇది మరింత విస్తృతం అవుతుందన్నారు.

32మందికి. 25.37 లక్షల చెక్కులు అందజేత

సీఎం రిలీఫ్ ఫండ్ కింద 32మందికి చెక్కులు, రెండు ఎల్ ఓ సి లు కలిపి రూ. 25.37 లక్షల రూపాయలు మంజూరు కాగా ,వాటిని ఆయన లబ్దిదారులకు అందజేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సిటీ నియోజక వర్గంలో మొత్తం 341మందికి రూ. 3 .28 లక్ష రూపాయలు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులిచ్చామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, , కంటిపూడి శ్రీనివాస్, కొయ్యల రమణ, , కదలి రామకృష్ణ, , కరగాని వేణు, తురకల నిర్మల, అగురు ధన్ రాజ్, మొకమాటి సత్యనారాయణ, కానేటి ప్రభుదాస్, బర్ల గిరిజ, చింతా జోగినాయుడు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## మండల యూటీఎఫ్ నూతన కౌన్సిల్ ఎన్నిక



**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 29 :** మండల నూతన యుటిఎఫ్ కౌన్సిల్ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల ప్రధాన కార్యదర్శి పి లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

మండలం కేంద్రంలో ఉన్న యుపి స్కూల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణ, ఎన్నికల అధికారిగా జి తేజరావు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. మండల గౌరవ అధ్యక్షుడిగా నూకరాజు, మండల అధ్యక్షుడిగా ఎన్ వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా పి లక్ష్మణ్ రెడ్డి, ఇతర సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులందరి సూచనలు సలహాల మేరకు ఉపాధ్యాయుల సంక్షేమానికి పాటు పడతామని ప్రమాణం చేయడం జరిగిందన్నారు.

## దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో వీల్ చైర్ అందజేత



**కొవ్వూరు, పెన్ పవర్, నవంబర్ 29:** చిడిపి దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ సహాయ సహకారములతో 80 శాతం శరీరం చచ్చుపడిపోయి, నడవలేకపోతున్న రుద్ర వేణి కి వీల్ ఛైర్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు, సభ్యులు జోడాల వెంకట్, విటి విల్సన్ రాజు, వైకె శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఆపన్నులకు అవసరమైన సహాయ సహకారములు అందించడానికి దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సన్నద్ధమేనని, ఇప్పటివరకూ 250 మందికి ఆర్టిఫిషియల్ లింబ్స్ ఉచితంగా అందించడం జరిగిందన్నారు. కుత్రిమ అవయవాలు కావలసినవారు 9391089381 నంబర్ ని సంప్రదించిన, ఉచితముగ అందించడం జరుగుతుందని తెలియజేశారు.

## ధాన్యం పాలెం పంచాయతీలో పారిశుద్ధ పనులను పరిశీలించిన ఎంపీడీవో కుమార్...




**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్29:** అడ్డతీగల మండలం ధాన్యంపాలెం గ్రామంలో జరుగుచున్న పారిశుధ్య పనులను అడ్డతీగల ఎంపీడీవో కుమార్ పరిశీలించారు. ఆ గ్రామంలో ఉన్న కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ను ప్రతి ఇంటిని సందర్శించి తడి చెత్త, పొడి చెత్త,వేరు వేరుగా సేకరించి ప్రతిరోజూ ఇంటింటికి వచ్చిచెత్త సేకరించు ట్రై సైకిల్ యందు వేయవలసినదిగా ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా సి ఆర్ పి కి ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు . అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. షెడ్డు యందు కరెంట్ సదుపాయం, బోరు మరియు చెత్తనుండి సంపద తయారీ కేంద్రం బోర్డు లేదు అని ఎంపీడీవో తెలిపారు . ప్రభుత్వం ఈ షెడ్ ల వాడుక నిమిత్తం దృష్టి కేంద్రీకరించరూ అని ఆయన తెలిపారు . వెంటనే బోరు, కరెంట్, బోర్డు వెంటనే 15 వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఖర్చు చేసి 10 రోజులలో పూర్తి చేసి సంబంధిత షెడ్డు ను వాడుకలో తీసుకురావలసినదిగా పంచాయతీ కార్యదర్శిని ఎంపీడీవో ఆదేశించారు.

## వికలాంగుల సేవా సంస్థకు ఆర్థిక సహాయం




**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,నవంబర్ 30:** మండలంలోని పాముల వారి గూడెం గ్రామానికి చెందిన కు రం ప్రసాదు ద్వితీయ కుమార్తె జన్మదినం పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం అమ్మానాన్న వికలాంగుల సేవా సంస్థకు ఆర్థిక సహాయం అందజేశారు. సేవా సంస్థలో కేక్ కట్ చేసి పళ్ళు స్వీట్స్ వృద్ధులకు, వికలాంగులకు అందజేశారు. 25 కేజీల బియ్యం, ఐరన్ షెడ్డు కొరకు తొమ్మిది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వికలాంగులు, వృద్ధులు ప్రసాద్ చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపి, పాపను దీవించి ఆశీర్వదించారు.

## స్వదేశీ వస్తువులనే వినియోగిద్దాం -ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబర్ 30 :** స్వదేశీ ఉత్పత్తుల వినియోగం దేశీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. శనివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి నాయకులతో కలిసి స్వదేశీ వస్తువులనే వినియోగిస్తానని నా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రదేశి వస్తువులను ప్రోత్సహించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి ,జిల్లా నాయకులు కొండపల్లి ప్రసాదు, కరిబండ నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, నాయకులు గుజ్జు ప్రసాదు, వీరంకి బాలు, కక్కిరాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు బండారు ఫౌండేషన్ రగ్గులు పంపిణీ..



**అల్లవరం,పెన్ పవర్, నవంబర్ 29:** కొమరగిరిపట్నం గ్రామం అంబేద్కర్ నగర్ లోని వృద్ధులకు రగ్గులను సామాజిక సేవా కార్యకర్త బండారు శ్రీదేవి శనివారం పంపిణీ చేశారు. శీతాకాలంలో తగు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వారికి ఆమె సూచించారు. రగ్గులతోపాటు బిస్కెట్స్, బ్రెడ్ లు అందజేశారు. ఆమె జన్మదినం సందర్భంగా నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో భాగం గా కొమరగిరిపట్నం లో 100 మందికి రగ్గులు పంపిణీ నిర్వహించారు. బండారు రంగా ప్రసాద్ ఫౌండేషన్ పేరుతో పలు సేవా కార్యక్రమాలు తన భర్త సత్య సహకారంతో నిర్వహిస్తున్నట్లు బండారు శ్రీదేవి తెలిపారు. రగ్గులు పంపిణీ చేసిన శ్రీదేవి కు వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త భూపతి ప్రతిభ, స్థానిక పెద్దలు యాళ్ల సోమరాజు, పొలమూరి చంద్రరావు, భూపతి భాస్కర రావు, ఇంజేటి గణపతి, భూపతి జేజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాదా. మోహన్ రావు కుగౌరవ డాక్టరేట్...



**అడ్డతీగల,పెన్ పవర్, నవంబర్29:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ కరప్షన్ సెల్ ప్రెసిడెంట్ బాధ మోహన్ రావు కి ఈనెల 24 న అమెరికన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ మధుర సింగ్, ఛాన్సర్ ఫాతిమా, వైస్ ఛాన్సర్ జాకబ్ ఐ ఎన్ హెచ్ ఆర్ సి ఫౌండర్ డాక్టర్ ముజాహిద్ చేతుల మీదగా గౌరవ డాక్టరేట్ అందజేశారు. డాక్టర్ మోహన్ రావు గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా మాజీ ఎంపీ కొత్తపల్లి. గీత మరియు బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే బాధా. మోహన్ రావు అటవీ శాఖలో పనిచేస్తూ పదవి విరమణ చేశారు. ఈయనకు గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా డిఎఫ్ఓ సునీల్ కుమార్ మరియు అటవీ శాఖ సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆశ్రమం పాఠశాల అధ్యాపకులు హ్యూమన్ రైట్స్ సభ్యులు, మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్కూల్, కాలేజ్ బస్సులపై రెండో రోజు కొనసాగుతున్న ఆర్టీవో తనిఖీలు






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29.** తాడేపల్లిగూడెం ఆర్టీవో కార్యాలయ అధికారుల ఆధ్వర్యంలో స్కూల్, కాలేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు రెండో రోజు కూడా కొనసాగాయి. విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఈ స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. తనిఖీ కార్యక్రమంలో భాగంగా వాసవి ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన 80 బస్సులను పరిశీలించగా, అందులో 19 బస్సుల్లో పలు లోపాలను గుర్తించి నోటీసులు జారీ చేసినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేంద్ర సింగ్ నాయక్ తెలిపారు. ఈ బస్సుల్లో ఎమర్జెన్సీ డోర్లు సరిగా పనిచేయకపోవడం, ఫైర్ సిలిండర్‌లు పని చేయకపోవడం, మెడికల్ కిట్స్ లేకపోవడం వంటి లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు.

విద్యార్థుల ప్రాణ భద్రత కోసం ఎలాంటి రాజీ ఉండదని, ఫిట్‌నెస్ లేని బస్సుల యాజమాన్యాలకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్‌వీఐ స్పష్టం చేశారు. సూచనలు పాటించని యాజమాన్యాలపై బస్సులను సీజ్ చేసే అవకాశమున్నట్లు హెచ్చరించారు.

విద్యార్థుల రవాణా వ్యవస్థ మరింత సురక్షితంగా ఉండేందుకు ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# చిరు వ్యాపారులు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ సద్వినియోగం చేసుకోవాలి.

ఏపీఎం, శరకణం వేదకుమారి



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 29:** మండలంలోని చిరు వ్యాపారస్తులు డిసెంబర్ 2 న నిర్వహించే మలి విడత ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను సద్వినియోగం చేయించుకోవాలని కిర్లంపూడి ఏపీఎం శరకణం వేదకుమారి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కిర్లంపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో డిసెంబర్ 2న మంగళవారం ఉదయం 10 గంటల నుండి చిరు వ్యాపారస్తులకు ఉద్యమ ఆధార్ రిజిస్ట్రేషన్ చేయడంతో పాటు,ఏపీడీఐసి ద్వారా సర్టిఫికెట్లు ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలో ఉన్న చిరు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం, శరకణం వేదకుమారి పిలుపునిచ్చారు.

# అడ్డతీగల లో ఉపాధ్యాయ క్రీడా పోటీలు..



**అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 29 :** మండల కేంద్రమైన అడ్డతీగల లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుల క్రీడా పోటీలు జరిగాయి. ఎంఈఓ రమేష్,శ్రీనివాస్ రావు ల ఆధ్వర్యంలో క్రికెట్, త్రో బాల్, విభాగాల్లో ఉపాధ్యాయులు తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడలు ఉపాధ్యాయులకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించడమే కాకుండా, క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక భూమిక పోషిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు . ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయుల పని ఒత్తిడిని తగ్గించేందుకు, కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల ప్రకారంనిర్వహిస్తున్నారన్నారు. మండలస్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు డివిజన్ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభఅధారంగా పాల్గొనే అవకాశం ఉంటుందని, ఎంఈఓ2 శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో మండల విద్యా అధికారులు, కొట్టం పాలెం హెచ్‌ఎం కుసలన్న ,మండల పిడి కోఆర్డినేటర్ బి. మల్లేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయురాలు, పాల్గొన్నారు.

# సంకల్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

డి ఐ ఈ ఓ ప్రభాకర రావు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29.** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంకల్ప కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పశ్చిమగోదావరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జి ప్రభాకరరావు అన్నారు. తాడేపల్లిగూడెం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన శనివారం సాయంత్రం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. అధ్యాపకుల దినచర్య, బోధన పుస్తకాలను పరిశీలించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యే విధంగా చూడవలసిన బాధ్యత అధ్యాపకులు దే అన్నారు. వారికి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల్ని గ్రేడులుగా విభజించి వారి స్థాయిని బట్టి పరీక్షలకు సంబంధించిన ప్రశ్నలను చదివించి రాయించాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి. నాగవేణి, అధ్యాపకులు వాయునందన రావు, జయరాం, స్థానిక కళాశాల అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాసరావు, డాక్టర్ నాగార్జున, నాగమణి, స్రవంతి, మాణిక్యం రాజా తదితరులు, సిబ్బంది ఉన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 29:** కే.గంగవరం మండలం పామర్రు మరియు కూళ్ళ గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సేవలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్తున్నామని తెలిపారు.రైతులకు ఏవైనా సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.వ్యవసాయ సొసైటీల ద్వారా అవసరమున్న రైతులకు బరకాల పంపిణీకి చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి.నాగకుమార్, కె గంగవరం మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి,అముజూరు మరియు ఊడిమూడి వ్యవసాయ సొసైటీ చైర్మన్లు పెంకే గోవిందరాజు,గాలి మకరజ్యోతి వెంకటేష్, కూటమి నాయకులు మర్రివాడ సూరిబాబు,చిట్టూరి రామమోహనరావు,వివిఎ హరిబాబు,భూషణం తదితరులు పాల్గొన్నారు.

# 19 వ నేషనల్ జాంభోరి కి రాజమండ్రి స్కౌట్ అండ్ గైడ్స్ ఎంపీక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,నవంబర్ 29** భారత్ స్కోట్స్ అండ్ గైడ్స్ ప్రతిష్టాత్మకంగా లక్నో లో ఈనెల 23 నుండి 29 వరకు నిర్వహించిన 19 వ నేషనల్ జంభోరే 2025 డైమండ్ జూబ్లీ క్యాంపు భారత్ భారత్ స్కౌట్స్ విద్యార్థులు ఎంపిక అయ్యారు. వికసిత్ యువ, వికసిత్ భారత్ అనే నేపథ్యంలో జరిగిన జంబోరి ప్రారంభోత్సవంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తర్ ప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పాటేల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమం చివరి రోజు భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హాజరయ్యారు. ఈ జంభోరి లో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొనారు. ఈ ప్రతిష్టాత్మకమైన జంభోరి లో వివిధ అంశాల్లో పాల్గొని తమ తమ ప్రతిభ చూపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రదర్శనలలో యోగ క్లాసికల్, జానపద నృత్యాలు, ఫుడ్ ప్లాజా, కార్యక్రమాల్లో లో పాల్గొన్నారు. ఈ జంభోరి కి సౌత్ సెంట్రల్ రైల్వే రాజమ%శీ%ద్రి నుంచి ఎంపికయినా స్కౌట్స్ అండ్ గైడ్స్ వి సాత్విక,ఏ హర్ష, కె రిషిత పి బి వి ఎస్ కల్యాణ్, ఎం చందన్ సాయి ఎంపికయ్యారు. ఈ జంభోరి కి విజయవాడ జిల్లా నిర్వాహకులు ఎం గోపాల్ కృష్ణ, సౌజన్య ,జిల్లా శిక్షణ నిర్వాకులు అప్పలరాజు , పద్మ ఆదర్వ్యం లో విజయవంతం గా ముగిసింది.

# డిసెంబర్ 14న రామానుజన్ మ్యాథ్స్ ఛాలెంజ్ టెస్ట్

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** జగ్గంపేట శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో డిసెంబర్ 14వ తేదీన రామానుజన్ మ్యాథ్స్ ఛాలెంజ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల యాజమాన్యం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఛాలెంజ్ టెస్ట్ లో రెండవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు. ఈ ఛాలెంజ్ టెస్ట్ కు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 అని తెలిపారు. డిసెంబర్ 14వ తేదీన శ్రీ అమృత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉదయం 10:30 నుంచి 12:00 వరకు టెస్ట్ జరుగుతుందన్నారు. ఈ టెస్టులో విజయం సాధించిన వారికి డిసెంబర్ 22న బహుమతి అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 10వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9912388893, 9912388892, 9912388891, 9666281757 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఎస్సైసుబ్రహ్మణ్యంను పరామర్శించిన సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 29.** దేవరపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యంను జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, పలువురు జనసేన నాయకులు శనివారం కలిశారు. ఎస్సై పితృమూర్తి సత్యనారాయణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు ఎస్ఐ స్వగ్రామమైన ముమ్మిడివరం వెళ్లి ఆయన్ను కలిసి పరామర్శించి ఓదార్చారు. మృతుడు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పోసి వెంకటరత్నం, పాండు, మణికంఠ, కడలి జగదీష్, బసవ వీరభద్రం తదితరులు ఉన్నారు.

# కోటిపల్లిలో విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంఘం కార్యక్రమం.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 29:** కె గంగవరం మండలం కోటిపల్లి విజ్ఞాన భారతి పాఠశాలలో సప్తశక్తి సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షురాలు సత్యదేవి, వక్త పద్మావతి,ముఖ్య అతిథిగా రామచంద్రపురం మున్సిపల్ చైర్‌పర్సన్ జి. శ్రీదేవి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్య వ్యక్తులు మాట్లాడుతూ మహిళల గొప్పతనం,వారి పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని పేర్కొన్నారు.స్త్రీలు కుటుంబానికి,సమాజానికి వెన్నెముకలాంటివారని,వారి సాధికారత సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని వివరించారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని కూడా పాల్గొన్నవారు విశదీకరించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవిని పాఠశాల చైర్మన్ కర్రి చిట్టిబాబు ఘనంగా సత్కరించారు.అదేవిధంగా ముఖ్య వ్యక్తులు మరియు అధ్యక్షురాలిని కూడా సంఘం తరఫున సన్మానించారు.ఈ కార్యక్రమంలో కర్రి చిట్టిబాబు,గొడవర్తి రాయుడు,చెల్లె నాగేశ్వరరావు,పట్నాల శ్రీను, మాచరరావు, గాదంశెట్టి శ్రీధర్,కరస్పాండెంట్ బి.శివరావు,ప్రధానోపాధ్యాయులు పి.శ్రీ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి, వైసిపి ఇన్చార్జి తోట పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన కాపవరపు నుకాపతిరావు ఇటీవల ప్రమాదంలో మరణించారు. శనివారం నూకాపతి కుటుంబాన్ని జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి తోట నరసింహం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముందుగా నూకాపతి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి వరపుల సూరిబాబు, జగ్గంపేట నియోజకవర్గ శ్రామిక విభాగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి, జగ్గంపేట టౌన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్, గట్టి సతీష్ , రెడ్డి మోక నాయుడు, కాటుమల్ల రవి, జగతం మణిదీప్ , రావుల సురేష్ కుమార్, బండి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# రాజానగరం నియోజకవర్గ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 29:** రాజానగరం నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులకు దశానిర్దేశం చేశారు. శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కార్యాలయం నందు నియోజకవర్గం ఇరిగేషన్ అధికారులు మరియు పుష్కర, తొర్రిగడ్డ, చాగల్నాడు, వెంకట నగరం పథకాల చైర్మన్లు, వైస్ చైర్మన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా గ్రామాల్లో గుర్తించిన సమస్యలతోపాటు, అత్యవసర పనులపైనా, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపైనా సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ప్రధానమైన రైతులకు సాగునీరు, కాలువల అభివృద్ధి, చెరువుల అభివృద్ధి వంటి అత్యవసర పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడవద్దు అని సూచించారు. ఎక్కడైనా నాణ్యత లోపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయే పంట సమయానికి సాగునీరు అందించే విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా మరమ్మత్తులు, పంట కాలువల పూడిక తీత పనులు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు తమకున్న ఇబ్బందులు, తమ ద్వారా జరుగుతున్న పనులు, ప్రతిపాదించాల్సిన పలు ముఖ్యమైన అభివృద్ధి పనులు వంటి అంశాలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తెచ్చారు. అన్నిటి పైన సుదీర్ఘంగా సమీక్షించిన అనంతరం రైతాంగానికి సాగునీరు అందించడంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఎక్కడా రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశించారు.
ఈ సమావేశంలో ఇరిగేషన్ అధికారులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, పుష్కరకాలుగా చైర్మన్ అడబాల సత్యనారాయణ, సెక్రటరీ అడపా వీరబాబు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ అధికారులు రేవు పాట బకాయి వసూలు చేయడంలో నిర్లక్ష్యం...



**కూనవరం, పెన్ పవర్, నవంబర్ 29.** మండల కేంద్రంలోని గోదావరి పడవ రేవు పాటను సొంతం చేసుకున్న వ్యక్తి 8 నెలలుగా పంచాయితీకి కట్టవలసిన డబ్బులను పంచాయతీ అధికారులు ఎందుకు వసూలు చేయడం లేదని సిపిఎం మండల పట్టణ కార్యదర్శి కొండా ఈశ్వర్లు అన్నారు. సిపిఎం మండల కమిటీ సమావేశం గడ్డిపాటి షణ్ముఖరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ ఈశ్వర్లు మాట్లాడుతూ పాటదారుని నుండి రావలసిన బకాయి సొమ్మును వసూలు చేయడంలో ఎందుకు మీనమేసాలు లెక్కిస్తున్నారని ప్రశ్నించారు. పంచాయతీ అభివృద్ధికి ఉపయోగించవలసిన డబ్బులు వసూలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే వసూలు చేసి పట్టణ అభివృద్ధి చేయాలని డిమాండ్ చేసారు. పడవ ప్రయాణికుల నుండి 40రూలు పంచాయితీ నిర్ణయించిన ధర కంటే, పాటదారులు ఒక మనిషికి 100 రూ వసూలు చేస్తున్నారని సంబంధిత పంచాయతీ సెక్రటరీని అడగగా నాకు ఎటువంటి సంబంధం లేదని ఆ అధికారి చెబుతున్న తీరు ఎంతవరకు సమంజసమని అన్నారు. పంచాయతీ డబ్బుకు, ప్రజలకు అధికారులు జవాబు దారితనంగా ఉండాలని అన్నారు. ప్రయాణికుల నుండి వసూలు చేస్తున్న అధిక ధరలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల సిపిఎం ప్రజాప్రతినిధులు అన్ని గ్రామాల ప్రజలతో కూనవరం సచివాలయం, ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు తాళ్లూరు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, నోముల సత్యనారాయణ, తాళ్లూరి రామారావు, కొండా నాగమణి, బొజ్జ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేద్దాం-ఏఐసీసీ పరిశీలకుడు ఆలీ మెహదీ



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 29 :** కాంగ్రెస్ పార్టీని సంస్థాగత నిర్మాణం ద్వారా బలోపేతం చేద్దామని ఆ పార్టీ జాతీయ పరిశీలకుడు ఆలీ మెహదీ అన్నారు. పెద్దాపురం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో శనివారం నిర్వహించిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల మనోభావాలు తెలుసుకుంతున్నామని, కాంగ్రెస్ పార్టీలో కష్టబడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం సంస్థాగత నిర్మాణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను, వైఫల్యాలను ప్రజలకు వివరించి సంస్థాగతంగా పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాదేపల్లి సత్యానందం, పెద్దాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జి మలకల సూరిబాబు, పట్టణ అధ్యక్షుడు తోట కరుణాకర్ (సోని), అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడాదిలో అంతర్జాలం సిగ్నల్ సమస్యలకు పరిష్కారం




**-ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**ఏలూరు, నవంబర్ 29 పెన్ పవర్:** 2027 చివరి నాటికి ఏలూరు పార్లమెంట్ పరిధిలో సిగ్నల్ నెట్ వర్క్ సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని లక్ష్యంగా నిర్ణయించామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. 4జి నెట్ వర్క్, టవర్ల సమస్యలపై శుక్రవారం ఏలూరు బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 175 కొత్త టవర్ల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయని, ఏడాదిలోగా సిగ్నల్ సమస్యలు అధికంగా ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తూ త్వరగా టవర్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా నెట్ వర్క్ సమస్యలు లేకుండా టవర్లు ఏర్పాటు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఖచ్చితమైన లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బి.ఎస్.ఎన్.ఎల్ జీఎం ఎల్ శ్రీనివాస్, సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలి.







**శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.**

**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, నవంబర్ 29.** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం విజయవంతం చేయాలని శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పిలుపునిచ్చారు. ఆత్మ నిర్భర్ కార్యక్రమం వ్యవస్థాపకత ప్రేరణ పై ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శనివారం మంగళగిరిలో సమావేశం నిర్వహించారు. ఎస్టీ కమిషన్ చైర్మన్ చాలా బొజ్జిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్యులు మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా యువతలో పారిశ్రామిక ఆవిష్కరణలు జరగాలన్నారు. యువత తమ కాళ్లపై తాము నిలబడే విధంగా స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహాలు ఉపయోగించుకుని తద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ఈ సంస్థ ద్వారా యువతను చైతన్యం చేసి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జాతీయ కార్యదర్శి హేమా ఎక్కా జగదీశ్వరికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుబీర్పాల్, దక్షిణ ఇండియా కోఆర్డినేటర్ ఆదినారాయణ, జనరల్ సెక్రటరీ బి విజయ నాయక్ తదితరులు పాల్గొన్నారు. వీరందరిని ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి జగదీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

## ముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం సహకారంతో శనివారం స్వరాజ్య అభ్యుదయ సేవా సమితి శాస్ సీసీ ప్రెవేన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జగ్గంపేట రావులమ్మ తల్లి బిర్యానీ హొటల్ పక్కన ఏరియాలో శాస్ కార్యాలయం వద్దముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ యళ్ళ పద్మలత, ప్రాజెక్ట్ మేనేజర్ వాసంశెట్టి రాజేష్ మాట్లాడుతూ ఈ ముగ్గుల పోటీల ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, సుఖ వ్యాధులు మరియు చికిత్స, ఏఆర్టి మందుల గురించి తెలియజేసారు. ముగ్గుల పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్ సీసీ ప్రెవేన్షన్ యూనిట్ ప్రాజెక్ట్ సిబ్బంది సత్యనారాయణ, సత్యవతి, అనిల్ కుమార్, మణికుమారి, సూర్య చక్రవేణి, దేవి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 29:** జగ్గంపేట శ్రీ చైతన్య స్కూల్లో శనివారం రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.ప్రసాద్ అవగాహన కల్పించారు. ముందుగా ఆయన భద్రతా తనిఖీలు ప్రధాన ప్రమాణాలు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. శ్రీ చైతన్య స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. బస్సులు పర్మిట్ టైప్, ఎమర్జెన్సీ ఎగ్జిట్, విండో, ఫైర్ ఎక్జిస్టర్స్ వర్కింగ్, స్పీడ్ గవర్నమెంట్ టైర్స్ కండిషన్ పరిశీలించారు. వాటికి సంబంధించి డ్రైవర్లు క్లీనర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.ం

## మాజీ ఎంపిపి, కొడేల సావిత్రి కుటుంబానికి జ్యోతుల నెహ్రూ పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 29:** కిర్లంపూడి మాజీ ఎంపిపి కొడేల సావిత్రి కుటుంబానికి జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యులు, జ్యోతుల నెహ్రూ శనివారం పరామర్శించారు. కొడేల సావిత్రి ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. విషయం తెలుసుకున్న జ్యోతుల నెహ్రూ సావిత్రి కుటుంబ సభ్యులు కొడేల నల్లబ్బాయి, కొడేల గంగాధర్ లను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు కుర్ల చినబాబు, టిడిపి నాయకులు కాళ్ళ వెంకటేష్, గుడాల రాంబాబు, ఆడారి నానాజీ, ఎడ్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి జెకె ట్రస్ట్ 3వేలు ఆర్థిక సాయం




**కూనవరం, పెన్ పవర్, నవంబర్ 29.** మండలంలోని జగ్గవరం పంచాయతీ కోతులగుట్ట గ్రామానికి చెందిన కారం కామయ్య మరణించిన సంఘట తెలుసుకున్న జె కే ట్రస్ట్ చైర్మన్, చింతూరు టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ 3వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆ కుటుంబానికి సంబంధించిన కారం రాము జమాల్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, జగ్గవరం బూత్ ఇన్చార్జి బోడ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కారం రాముకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వ అందిస్తున్న పథకాలను టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి: ఎంపీపీ గొల్లపల్లి.

## దళారులను నమ్మి మోసపోవద్దు. రైతులకు అందుబాటులో ప్రభుత్వ సేవలు: లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు మోహన్.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 29**: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సాహక పథకాలను, టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి పిలుపునిచ్చారు. మండలంలో సిరిపురం, పేరవరం గ్రామాల లో మండల వ్యవసాయ అధికారి ఎ.వి. రాజేష్ , ఉద్యానవన శాఖ అధికారిణి కె. దివ్య శ్రీ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ నరసింహమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆర్థికంగా నిలబెట్టేందుకు అనేక ప్రోత్సాహకాలను ఇవ్వడంతో పాటు అధునాతన టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది అన్నారు. సమాజంలో మారుతున్న మార్పులకు అనుగుణంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించే విధంగా వ్యవసాయోత్పత్తులను లాభసాటిగా ఉండే విధంగా రైతులు మార్పు చేసుకోవాలన్నారు. జనసేన పార్టీ జిల్లా నాయకుడు, లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలతో అధిక దిగుబడులు సాధించారని దళారులు నమ్మి తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దన్నారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. పిఎసిఎస్ ల ద్వారా ఇప్పటికే రైతుకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, నూతన వంగడాలను అందిస్తూనే ఉందని, ప్రతి రైతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం

గ్రామ నాయకులతో కలిసి గ్రామ రైతుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతులను రాబోయే ఐదు సంవత్సరాలలో రైతునే రాజుగా చేయడానికి సంకల్పం చేసుకున్నారని దానిలో భాగంగా ఐదు ప్రధాన అంశాలను గూర్చి ఈ రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఏవో రాజేష్ మాట్లాడుతూ

నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రోసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులకు సబ్సిడీపై విత్తనాలు, యంత్ర పరికరాలు, డ్రోన్స్, సూక్ష్మ నీటి పారుదలకు సంబంధించి డ్రిప్, స్ప్రింకర్ పైపులను అందజేయడం జరుగుతుందని అదేవిధంగా రైతుల కోసం ఏపీ ఎయిమ్స్ రైతు యాప్ ను రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని రైతులు ఈ యాప్ నందు రిజిస్ట్రేషన్ అవ్వడం ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితి, మార్కెట్ కి సంబంధించిన ధరలు, ముందస్తు చీడపీడల పరిస్థితి, పంటనమోదు వివరాలు, పంట నష్టం వివరాలు రియల్ టైంలో తెలుసుకోవచ్చని ,ఇతర వ్యవసాయ ఆధారిత వీడియోలు వీక్షించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి పెట్టాలని తద్వారా తమ పంటలకు నాణ్యమైన దిగుబడితో పాటుగా ఇంటర్నేషనల్ స్థాయి గుర్తింపు రావడంతో ఆర్థికంగా మరింత బలపడవచ్చని తెలిపారు. ఎన్ డి ఏ కూటమి నాయకులు రైతన్న మీకోసం మంచి ప్రభుత్వం కరపత్రాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ రవి కుమార్ వర్మ , డిప్యూటీ ఎంపీడీవో రామరాజు వర్మ, నాయకులు జ్యోతుల పెద్దబాబు, ధనేకుల రామకృష్ణ ,సంగన ప్రభుజీ ,ధనేకుల అదృష్ట దీపుడు,కాళ్ల శ్రీను ,జార్జ్ ,హారేరం ,ఓనమ్ శ్రీనివాసరావు ,పెంట కోట శ్రీధర్,సాగి వెంకటరమణ,కోళ్ల శ్రీనివాస్ ,ఆచ్చేవీరబాబు చిలకమర్తి ఆదినారాయణ ,ఓనమ్ మంగ ,బచ్చల శివ ,కర్రీ ప్రకాష్ రావు ,కర్రీ సుబ్బారావు ,వేమగిరి ధర్మరత్నం, ఏలూరి రాంబాబు , దేగల సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీలు బి. పరమానంద ,వై మంజు భార్గవి , వి ఏ ఏ లు డి. శ్రీనివాస్, కె. సింహాద్రి, బి. దొరబాబు పకృతి వ్యవసాయ సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 29 :** పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో కొలువై తొలి తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన శ్రీదేవీ, భూదేవీ సమేత శృంగార వల్లభ స్వామి వారి దివ్యక్షేత్రం శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకొనేందుకు వేకువజాము నుంచి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం స్వామి వారికి నిత్య కైంకర్యాలను అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులను అనుమతించారు. స్వామి వారిని ఈరోజు సుమారు 15 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ. 1,27,770, అన్నదాన విరాళాల ద్వారా రూ. 58,138, కేశ ఖండన ద్వారా రూ. 7,280 తులాభారం ద్వారా రూ. 300, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 16,845, మొత్తం రూ. 2,10,333 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం పులిహోర ప్రసాదం, సుమారు మూడు వేల రెండు వందల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ మొయిళ్ళ సంధ్య, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## షష్టి ఉత్సవాలు నాలుగో రోజుకు చేరాయి





**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 29.**
హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్టి మహోత్సవాలు శనివారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. మండలంలోని గోపాలపురం, చిట్యాల, దొండపూడి, జగన్నాథపురం తదితర గ్రామాల్లో షష్టి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకుంటున్నారు. గోపాలపురంలో స్థానిక రహదారి ప్రక్కన ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఉత్సవాలను పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం రాత్రి దేవరపల్లి కి చెందిన శ్రీ బాల భక్త మురళీకృష్ణ భజన బృందం ఆధ్వర్యంలో కోలాటం నృత్య ప్రదర్శన గావించారు. ఆదివారం రాత్రి అత్తిలి సత్తిబాబు బృందం మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతిలో ఆలయం, ప్రాంగణం శోభాయ మానంగా జరుగుతున్నది. భక్తులు, పిల్లలను అలరించడానికి ఎగ్జిబిషన్, డిస్కో వీల్ తదితర ఏర్పాట్లు గావించారు.

## మాజీ ఎంపిపి, కొడేల సావిత్రి కుటుంబానికి తోట నవీన్ పరామర్శ.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 29:** కిర్లంపూడి మాజీ ఎంపిపి కొడేల సావిత్రి కుటుంబానికి జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత, టిడిపి నాయకులు తోట నవీన్ పరామర్శించారు. కొడేల సావిత్రి ఇటీవల ఆకస్మిక మృతి చెందారు. దీంతో సావిత్రి కుటుంబ సభ్యులు కొడేల నల్లబ్బాయి, కొడేల గంగాధర్ లను పరామర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సావిత్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట కపిలవాయి సూరిబాబు, లక్కోజు కోటి, గౌతు చిన్న, పోతుల శివాజీ, ఆడారి నానాజీ, ఆడారి శ్రీను, పోతుల వాసు, తూము కళ్యాణ్, ఎడ్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

## మాతృవియోగంతో బాధపడుతున్న నెక్కంటి ని పరామర్శించిన ఆలమూరు సర్పంచ్.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 29:**మాతృ యోగంతో బాధపడుతున్న ఆలమూరు మండలం పెద్దపళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు నెక్కంటి వెంకట రాయుడు (బుజ్జి)కుటుంబ సభ్యులను ఆలమూరు గ్రామ సర్పంచ్ ఎన్ లావణ్య కుమార్ రాజా, దళిత సంఘాల నాయకులు శనివారం కలిసి పరామర్శించారు. ముందుగా రామసీత కమల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నెక్కంటి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట ఆంధ్ర మాల మహానాడు కార్యదర్శి దడాల చంద్రరావు, మండల అధ్యక్షులు తాళ్ల సుఖీరాజు, ఉపాధ్యక్షులు గంటా మనోహర్ దాస్, సెక్రటరీ ఒరిగేటి సుధాకర్, పొడగట్టి శ్రీనివాస్ అర్జున్ తదితరులు ఉన్నారు.




**పెన్ పవర్, ఉంగుటూరు నవంబర్ 29:**సమాచార చట్టంపై అవగాహన పెంచుకోవాలి అని ఉంగుటూరు హౌసింగ్ విభాగం ఏఈ చింతలపూడి సతీష్ పిలుపునిచ్చారు.
వెలుగు కార్యాలయంలో సిబ్బంది, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు సమాచార హక్కు చట్టం (%=×%) పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయను ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా పరిపాలనా వ్యవహారాల్లో పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణకై సమాచార చట్టం గొప్ప పరికరమని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి చట్టం అందించే మార్గదర్శకాలు, హక్కులు, విధానాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.
కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ప్రభావతి, ఇతర విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు



**ఉంగుటూరు, పెన్ పవర్ నవంబర్ 29:**
కైకరం శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి 91వ షష్ఠి మహోత్సవాలు శనివారం నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంతో భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక పూజలు, అలంకారాలు, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు.
ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త జటావల్లభుల రామమూర్తి గారు ఈ వేడుకల్లో పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రేరణాత్మక ప్రవచనం అందించారు. మహా శివుని అష్ట విధ రూపాలు, పురాణ ప్రశస్తి, వేద విజ్ఞాన వైభవం, సుబ్రహ్మణ్య స్వామి ఆరాధన విధానము వంటి విశిష్ట అంశాలపై శ్లోకాలు, పద్యాలను ఉదాహరిస్తూ భక్తి రసమయ వాతావరణాన్ని నెలకొల్పారు.ప్రవచనం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి అనుగ్రహాన్ని అందుకున్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## నేడు బడుగువానిలంక దుర్గమ్మ తీర్థ మహోత్సవం.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 29:**ఆలమూరు మండలం బడుగువానిలంక పంట పొలాల్లో వేంచేసి ఉన్న విజయ దుర్గమ్మ వారి తీర్థ మహోత్సవం ఆదివారం ఎంతో వైభవంగా జరగనుంది. లంక రైతుల ఆరాధ్య దైవంగా ఈ అమ్మవారిని కొలుస్తారు. ఈ లంక భూముల్లో సాగయ్యే పూల, కూరగాయ, వాణిజ్య పంటలకు ఈ అమ్మవారు అండగా ఉంటారని రైతుల నమ్మకం.అందుకునే ఈ లంకల్లో భూములున్న ఆలమూరు మండలంతో పాటు కడియం, ఆత్రేయపురం, రావులపాలెం మండలాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులతో ఇక్కడికి తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకుంటారు. అలాగే లంక గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఈ అమ్మవారి తీర్థ మహోత్సవంకు విచ్చేస్తారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా ఆలయ కమిటీ వారు విద్యుత్ అలంకరణతో తీర్చిదిద్దారు. అలాగే పలు సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆలమూరు ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

## ట్రాఫిక్ నియమ, నిబంధనలపై ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు అవగాహన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 29**:ట్రాఫిక్ నియమ, నిబంధనలు, రోడ్ భద్రత మీద రాజమహేంద్రి మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో రత్నంపేట క్వారీ మార్కెట్ ఏరియాలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా డిగ్రీ పీ.జీ. కళాశాల ఆధ్వర్యంలో రత్నంపేట లో జరుగుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం మూడవ రోజు లో భాగంగా మోటివేషనల్ స్పీకర్స్ పి.పట్నాయక్ , రాము, వైకుంఠ రావు, ట్రాఫిక్ కానిస్టేబుల్ జి. రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లకు ట్రాఫిక్ నిబంధనలు , రోడ్ భద్రత మీద అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన రోడ్ సేఫ్టీ కి సంబంధించిన జాగ్రత్తలు తీసుకొని ప్రయాణం చేయడం వల్ల వారికే కాకుండా ఎదుటి వారు కూడా ప్రమాదాలు బారిన పడకుండా రక్షించుకోగలమని తెలిపారు.పట్నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే నియమ నిబంధనలు తెలుసుకొని ద్విచక్ర వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయని సూచించారు.రాము మాట్లాడుతూ యువత ద్విచక్ర వాహనం మీద ఇద్దరు కంటే ఎక్కువమంది ప్రయాణం చేయకూడదని అన్నారు.వైకుంఠ రావు మాట్లాడుతూ యువత సెల్ ఫోన్లు మాట్లాడుతూ, వాహనాలు నడపడం చూస్తున్నామని ప్రమాదాలు జరుగు తున్నాయని అన్నారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ జీ. రవికుమార్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్ గురించి విపులంగా వాలంటీర్లకు వివరించారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చినప్పుడు తగు జాగ్రత్తలు చెప్పి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ దంటు వీర వెంకట్రావు, మాజీ పీవో లక్ష్మీ ప్రవీణ, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ మౌనిక, శాంతి, సురేష్, పాల్గొన్నారు.

# వాడపల్లి కోనసీమ తిరుమలలో భక్తుల సందడి







### 60-75 వేల భక్తులతో వాడపల్లి క్షేత్రం కిటకిట

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 29**:కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ శనివారం మరింతగా పెరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్నాటక, తమిళనాడు, ఒడిశా, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి కూడా తండోపతండాలుగా భక్తులు స్వామి వారి నిలువెత్తు దర్శనం కోసం తరలివచ్చారు.

వేకువ జామున స్వామివారి మేలుకొలుపు సేవ, సుప్రభాత సేవ, అలంకార ఉత్సవం ఘనంగా నిర్వహించగా, మొదటి హారతితో భక్తులకు దర్శన భాగ్యం లభించింది. అన్నవరం ప్రాంతం నుంచే 65 వేల నుండి 75 వేల వరకూ భక్తులు రావడం విశేషం. ఏడువారాల నోము నోసుకొనే భక్తులు ఆలయం ఆడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేస్తూ గోవింద%ా% గోవింద నినాదాలతో పరిసరాలను మారుమోగించారు. ఆలయ వసంత మండపంలో అర్చకులు అష్టోత్రం, ఇచ్చు కళ్యాణం వంటి ప్రత్యేక పూజల్లో నిమగ్నమయ్యారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్యచక్రధర్ రావు తెలిపారు. స్వామివారి దర్శనం అనంతరం భక్తులు ఆలయ ప్రాంగణంలో అందిస్తున్న అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

**తణుకువాడ, శలపాకలో 'రైతన్నా మీకోసం' కార్యక్రమం**






**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 29:**కూటమి ప్రభుత్వ హయాంలో రైతే రాజు అన్న నమ్మకంతో వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు పంచసూత్రాల ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ అన్నారు. కాజులూరు మండలం తణుకువాడ, శలపాక గ్రామాల్లో శనివారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.రైతులతో మాట్లాడిన వారు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలతో రైతులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం, సేంద్రీయ వ్యవసాయం ద్వారా భూసారం, ఆరోగ్యం కాపాడుకోవచ్చని సూచించారు.అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రెండు విడతల్లో రూ.14 వేల సహాయం అందించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టలేదని వాసంశెట్టి సత్యం విమర్శించారు.ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ అనుబంధ వ్యవసాయ రంగాలు, గ్రామీణ పరిశ్రమలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహం అందజేస్తోందని తెలిపారు. రైతును నిజమైన రాజుగా నిలబెట్టే దిశగా పనిచేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, పిఎసిఎస్ చైర్మన్ పితాని సతీష్, పోతురాజు అప్పారావు,సలాది వీరభద్రరావు,టీడీపీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి,సాగునీటి సంఘం అధ్యక్షులు తాడి మాచారెడ్డి, శలపాక సర్పంచ్ పోతుల గనిరాజు, పోతురాజు భీమారావు,మాధవరపు దొరబాబు, గోవిందరెడ్డి,మండల వ్యవసాయ అధికారి వి అశోక్ కుమార్, ధనకుమారి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వీఆర్వో ఎం.శ్రీరాం,పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 29**

గ్రామాల్లో మంచి వాతావరణం ఏర్పడాలి%ా% అందుకే వర్గాలు లేకుండా జనసేనలోకి అందరినీ ఆహ్వానిస్తున్నాం అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామంలో సొసైటీ మాజీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన జనసేన చేరిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చని పల్లెల వాతావరణంలో విద్వేషాలు, వర్గపోట్లు, గొడవలు లేకుండా అందరూ కలిసిమెలిసి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ఆ లక్ష్యం కోసం జనసేన సిద్ధాంతాలు మరియు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నాయకత్వం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటున్నాయని పేర్కొన్నారు. పార్టీకి వచ్చే వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

"నా ఓటమిలో కూడా నా వెంట నడిచిన వారిని ఎప్పటికీ వదులుకోను. అలాగే పార్టీలోకి కొత్తగా వచ్చే వారు ముందుగా ఉన్న నాయకులతో కలిసికట్టుగా పనిచేయాలి" అని తెలిపారు. ఆరుగొలను సొసైటీ లో జరిగిన అవినీతిపై నిజాలు బయటపెట్టడం తన బాధ్యత అని అన్నారు. జనసేనలో చేరిన చిక్కాల సత్యనారాయణ మాట్లాడుతూ తాను ఎవరితోనూ విభేదాలు లేవని, తన వర్గాన్ని రక్షించేందుకు, అభివృద్ధికి పాలుపంచుకోవడానికి జనసేనలో చేరుతున్నానని చెప్పారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే శ్రీనివాస్ సూచనల మేరకు గ్రామ ప్రజలను కలుపుకొని పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షుడు అడపా వీరన్న, సర్పంచ్ పీతల బుచ్చిబాబు, ఉప సర్పంచ్ అడపా అప్పలరాజు, బిజెపి నాయకులు చిక్కాల చిరంజీవి, నియోజకవర్గ, మండల స్థాయి జనసేన నేతలు పాల్గొన్నారు.

## వాడపల్లిలో దొంగతనం కలకలం: దర్శనానికి వచ్చిన మహిళ పర్సులోని 20గ్రా నక్లెస్ మాయం

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 29**: వాడపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం భారీగా భక్తులు తరలి వస్తున్నారు. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్ నుండి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన పున్నపు శివలక్ష్మి మడ వీధుల్లో ప్రదక్షిణలు చేస్తుండగా దొంగతనం ఘటన చోటుచేసుకుంది.

భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటాన్ని అవకాశంగా చూసుకున్న గుర్తు తెలియని దుండగుడు ఆమె వద్ద ఉన్న పర్సును అపహరించినట్లు తెలిసింది. ఆ పర్సులో దాదాపు 20 గ్రాముల బంగారు నెక్లెస్‌తో పాటు కొంత నగదు కూడా ఉన్నట్టు శివలక్ష్మి పోలీసులకు వివరించారు.

ఈ మేరకు ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఆత్రేయపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్ రాము తెలిపారు. ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే నిందితుడిని గుర్తించి పట్టుకునే చర్యలు వేగవంతం చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.భక్తులు అత్యవసర జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన వస్తువులు తమ కళ్ల ముందే ఉంచుకోవాలని సూచించారు.

## జిజిహెచ్ లో మహిళలను వేధిస్తున్న సీఐటీయు ప్రతినిధి ధర్మాపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ డిమాండ్



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 29:** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న మహిళలను ఫోన్ల ద్వారా లైంగికంగా వేధిస్తున్న సిఐటియు ప్రజా సంఘం అధ్యక్షుడు ధర్మాపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు.శనివారం ఆసుపత్రిని సందర్శించిన ఆయనకు మహిళా సెక్యూరిటీ గార్డు ఎదుర్కొంటున్న వేధింపులు, బెదిరింపులు బయటపడ్డాయి. పీఎఫ్ జమ పేరుతో డబ్బులు వసూలు చేయడం, డబ్బులు ఇవ్వకపోతే విధుల నుండి తొలగిస్తామని బెదిరించడం, మద్యం మత్తులో అశ్లీల ఫోన్ కాల్స్ చేయడం వంటి ఆరోపణలు ఉండటంతో దీనిపై తక్షణ చర్యలుకు ప్రభుత్వం, ఆసుపత్రి అధికారులు ముందుకు రావాలని ఆయన కోరారు.తక్షణ చర్యలు తీసుకోకపోతే ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ %ఄ% సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమించాల్సి వస్తుందని ప్రసాద్ హెచ్చరించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, కాంట్రాక్టర్‌కు కూడా ఫిర్యాదులు అందజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కె.వి.రామయ్య, ఎన్ .అనిల్ కుమార్, కాటూరి రాజు, ఏ.లావా, లక్ష్మి, అప్పారావు, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీ స్టూడెంట్ ఎమ్మెల్యేకి జనసేన ఇన్చార్జి బండారు శ్రీనివాస్ అభినందన.



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 29:**మాక్ అసెంబ్లీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికైన ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అనసూరి లోకేష్ కుమార్ ను కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అభినందించారు. స్థానిక జనసేన నాయకులు, మండల కాపునాడు అధ్యక్షులు చల్లా బాబి ఆధ్వర్యంలో విద్యార్థి లోకేష్ శనివారం వానపల్లి ఆయన నివాసం వద్దకు చేరుకుని కలిశారు. ముందుగా విద్యార్థిని సాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ లోకేష్ తండ్రి సత్యనారాయణమూర్తి వ్యవసాయ కూలీ, తల్లి అనంతలక్ష్మి గృహిణి అయినప్పటికీ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆలమూరు విద్యార్థి పాల్గొనడం అభినందియమన్నారు.నేటి బాలలే రేపటి పౌరులుగా మారి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై పోరాడాలన్నారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యాలు అవుతూ వివిధ రంగాల్లో తమ సేవలంది దేశాన్ని ముందుకు నడిపించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే రాజకీయాలపై చిన్నారులకు అవగాహన కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 బి అప్పాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పురమిత్ర యాప్‌తో ప్రజా సేవలు మరింత వేగంగా

**ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ**





**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 29:**కాకినాడను స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా మార్చేందుకు ప్రజల సహకారం అత్యంత కీలకమని మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన రేచర్లపేట మెయిన్ రోడ్డు, వినాయక కేఫ్ రోడ్ పరిసరాల్లో పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడి పురమిత్ర యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. పారిశుధ్యం, మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలు వంటి పౌర ఇబ్బందులను ఈ యాప్ ద్వారా అధికారులు వెంటనే గుర్తించి త్వరగా పరిష్కరించగలరని చెప్పారు. ప్రతి స్మార్ట్‌ఫోన్ వినియోగదారు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.రైతు బజార్ ప్రాంతంలో పారిశుధ్య సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గుర్తించిన ఆయన, మిగిలిన కూరగాయ వ్యర్థాలను డస్ట్‌బిన్‌లలో వేయాలని రైతులకు సూచించారు. పార్కింగ్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని కూడా తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కేటీ సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్, శానిటేషన్ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసికల్లాసాన్ని కి దోహదపడతాయి

ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు



**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 29:** క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఏజెన్సీ డీఈవో వై మల్లేశ్వరరావు అన్నారు. శనివారం రాష్ట్ర విద్యాశాఖ చేపట్టిన మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలను మహిళా ఉపాధ్యాయులకు త్రో బాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన టీములు డివిజన్ స్థాయికి, డివిజన్ స్థాయిలో గెలుపొందిన టీములు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 మల్లేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు దొర, వరలక్ష్మి, సత్యమూర్తి, పిడి తిరుపతిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో కారు - ల్యాప్‌టాప్ దొంగతనం: పోలీసుల దర్యాప్తు వేగం







**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 29:** మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ఇంటి వద్ద ఉన్న కారుతో పాటు ల్యాప్‌టాప్ దొంగతనం జరిగిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. శనివారం గొల్లపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం.మోహన్ కుమార్ మీడియాకు వివరాలు వెల్లడించారు.నేతి భగవాన్ ఇంటి గేటుకు వేసిన తాళాన్ని తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము 4.45 గంటల మధ్య పగులగొట్టి, ఇంట్లో ఉన్న ల్యాప్‌టాప్‌తో పాటు హ్యుందాయ్ వెన్యూ కారు (నెంబర్ %ూా39ఖదీ% 3736) దొంగిలించినట్లు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసు బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్ టీం వేలిముద్రలను సేకరించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ు

# రైతుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బండారుకు కృతజ్ఞతలు



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 29:** ఇటీవల మండలంలోని జొన్నాడ గ్రామంలో గోదావరి ఏటిగట్టు వద్ద పేరంటాలమ్మ గుడి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ఎవరో గుర్తు తెలియని దుడంగులు దొంగిలించారు. ఈ మేరకు గ్రామంలో రైతుల సమస్యను సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి, కర్రి చిరంజీవి రెడ్డి గుర్తించి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. దొంగిలించిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ స్థానంలో మరొక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో పాటుగా నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి(బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబీ), సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి, కర్రి చిరంజీవి రెడ్డికి పలువురు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల గృహ కలలు సాకారం దిశగా కూటమి ప్రభుత్వం కృషి -ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 29:**
పేదల సొంతింటి కలలను నిజం చేసే దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. శనివారం సంజయ్ నగర్ శివారులో నిర్మాణంలో ఉన్న టెడ్కో గృహ సముదాయాన్ని నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, హౌసింగ్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.మొత్తం 950 గృహాల నిర్మాణ పురోగతిపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే కొండబాబు, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పేదల గృహాలపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం మాత్రం పేదవారి గృహ కలలను సాకారం చేసేందుకు కృషి చేస్తోందని అన్నారు.తదుపరి జనవరి నెలలో గృహాలను లబ్ధిదారులకు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్శనలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, టిపిఆర్ఓ శైలజ, టెడ్కో ఎస్.ఇ. గంగరాజు, డి. సురేంద్ర, ఏఈ మోహన్, మాజీ కార్పొరేటర్ తుమ్మల సునీత రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెత్త నుంచి సంపద సృష్టించవచ్చు- ఎంపీడీవో ఏ రాజు





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 29:** గ్రామాల్లో నిర్మాణం చేసిన (ఎస్‌డబ్ల్యూపిసిల) చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా సంపద సృష్టించవచ్చని ఎంపిడివో ఏ రాజు అన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శనివారం ఆలమూరు మండలంలోని మడికి గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని స్థానిక నేతలతో కలిసి ఆయన పరిశీలించారు.ఆ కేంద్రంలో తడిచెత్త పొడిచెత్త వేరుచేయడం, సేంద్రియ ఎరువును తయారు చేయడం,వాటిని అమ్మకంను వివరించారు. దీని నిర్వాహన వల్ల గ్రామంలో చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవచ్చన్నారు. గ్రామంలో ఈ పద్ధతి పాటించి చెత్త నుండి సంపద కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో 1 కోటి 14 లక్షల నాబార్డ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. నాణ్యమైన పనులతో నిర్మాణం పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ పరిశీలనలో గ్రామ జనసేన నాయకులు కొత్తపల్లి నగేష్, టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చెల్లబోయిన శ్రీనివాస్, టిడిపి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ దొండపాటి సుబ్బరాజు, జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కర్రి గంగరాజు, సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నెక్కంటి బుజ్జి కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నేతలు



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 29:** మాతృ యోగంతో బాధపడుతున్న ఆలమూరు మండలం పెద్దపళ్ళ గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ నాయకులు నెక్కంటి వెంకట రాయుడు (బుజ్జి)కుటుంబ సభ్యులను వైసిపి సినియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్రావులు శనివారం కలిసి పరామర్శించారు. ముందుగా రామసీత కమల చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. నెక్కంటి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట వాసంశెట్టి సాయిబాబు, చల్లాభూషణం, పంచాయతీ మెంబర్ లంకె వెంకటరెడ్డి, ఏరుకొండ గణేష్, ఎలుగుబంటి బూరయ్య,గంధం చంద్రం, సైంధూల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# కేజీహెచ్‌లో వరుస ప్రమాదాలు







- కూటమి నిర్లక్ష్య పాలనకు నిదర్శనం
- కార్డియాలజీ అగ్ని ప్రమాదంపై వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర ఆక్షేపణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 29 :** ఉత్తరాంధ్ర ప్రజలకు ప్రాణాధారమైన కింగ్ జార్జ్ ఆసుపత్రిలో 12 గంటలపాటు విద్యుత్ అంత రాయం ఘటన మరిచిపోకముందే కార్డియాలజీ విభాగంలో జరిగిన షార్ట్‌సర్క్యూట్ అగ్నిప్రమా దం కూటమి ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బయటపెట్టిందని దక్షిణ నియోజకవర్గ సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం జరిగిన ఘటన స్థలాన్ని వైసీపీ శ్రేణులతో కలిసి సందర్శించిన ఆయన, వైద్యసిబ్బంది, రోగుల బంధువుల నుంచి వివ రాలు సేకరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ,వైసీపీ ప్రభుత్వ హయంలో రూ.500 కోట్లతో కేజీహెచ్‌ను పూర్తిగా మోడరన్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాం. అన్ని విభాగాల్లో ఆధునాతన పరికరాలు, అత్యాధునిక సదుపా యాలు కల్పించాం. గత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీకి చెందిన శంకుస్థాపన శిలాఫలకాలే దీనికి సాక్ష్యమన్నారు అని వాసు పల్లి తెలిపారు.కానీ కూటమి ప్రభుత్వం చేపట్టిన నిర్లక్ష్యం కారణంగానే ఇవి వరుసగా ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఫైర్ సేఫ్టీ యూనిట్లు ఉన్నా పనిచేయకపోవడం అత్యంత దారుణం అని ?పడ్డారు. ఆసుపత్రిలో ప్రత్యేక ఫైర్ ఇంజిన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ కేజీహెచ్ సూపరింటెం డెంట్ ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మధ్య పూర్తిస్థాయి సమన్వయం లేకపోవ డం వల్లే పరిస్థితి దారుణంగా మారుతోంది. వెంటనే సమీక్ష జరిపి బాధ్యతలు స్పష్టప ర్చాలి అని వాసుపల్లి గణేష్ అన్నారు. అంతేకాదు రోగులకు అసౌకర్యం కలిగితే వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చ రించారు. కనకమహాలక్ష్మి అమ్మవారి దయ వల్లే పెద్ద ప్రమాదం తప్పిందని వ్యాఖ్యానించారు.
ఈ పరిశీలన కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కార్పొరేటర్ చెన్నా జానకి రామ్, జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, వార్డు అధ్యక్షులు పీతల వాసు, రాష్ట్ర సాంస్కృ తిక కార్యదర్శి కంటుముచ్చు సాగర్, వాణిజ్య విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ చోడిపల్లి శివ, దక్షిణ నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షు డు బెవరా మహేష్, యూత్ ప్రెసిడెంట్ చేపల నూకరాజు (బుడ్డి), స్టేట్ మేధావులు విభాగం సెక్రటరీ ఈతలపాక విజయ్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యాం, జిల్లా ఎస్సీ విభాగం వైస్ ప్రెసిడెంట్ కోన శంకర్, జిల్లా యూత్ సెక్రటరీ సంతోష్, వేణు, జిల్లా సెక్రటరీ రామరాజు, 30వ వార్డు మహిళా అధ్యక్షురాలు రాము, స్టూడెంట్ ప్రెసిడెంట్ వి.టి.కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ప్రియులకు గుడ్ న్యూస్.. WPL షెడ్యూల్ రిలీజ్.. తొలి మ్యాచ్ ఎవరెవరి మధ్య అంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ప్రియులకు గుడ్ న్యూస్ గుడ్ న్యూస్. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు డబ్ల్యూపీఎల్-2026 పూర్తి షెడ్యూల్?ను శనివారం (నవంబర్ 29) బీసీసీఐ ప్రకటించింది. 2026, జనవరి 9వ తేదీన డబ్ల్యూపీఎల్ టోర్నీకి తెర లేవనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తొలి మ్యాచ్?లో తలపడనున్నాయి. ఈ ఓపెనింగ్ మ్యాచ్?కు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం అతిథ్యం ఇవ్వనుంది. 2025, ఫిబ్రవరి 5వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 28 రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ ముంబై, వడోదరలోని రెండు వేదికలలో జరగనుంది. తొలి 11 మ్యాచులు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనుండగా.. ఫిబ్రవరి 3న జరిగే ఎలిమినేటర్, ఫైనల్‌తో సహా టోర్నమెంట్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు వడోదరలోని కోటంబి స్టేడియం అతిథ్యం ఇవ్వనుంది. పురుషుల అండర్-19 ప్రపంచ కప్, పురుషుల T20 ప్రపంచ కప్ వంటి అంతర్జాతీయ టోర్నీలకు క్లాష్ కాకుండా పకడ్బందీగా డబ్ల్యూపీఎల్ షెడ్యూల్ రూపొందించారు. ఇక.. డిఫెండింగ్ ఛాంపియన్స్ ముంబై ఇండియన్స్ మూడవ టైటిల్‌పై కన్నేయగా.. మూడు సీజన్లలో రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ఎలాగైనా టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. మరోవైపు ఆర్సీబీ రెండోసారి డబ్ల్యూపీఎల్ విజేతగా నిలవాలని ఉవ్విళ్లూరుతోంది. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా టైటిల్ రౌండ్‌కు చేరుకోని గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్జ్ ఈసారి టైటిల్ గెలవాలనే కసితో బరిలోకి దిగుతున్నాయి.

## ఫ్యూచర్ గురించి ఊహాగానాలు పట్టించుకోవద్దు.. ముందు మేం చెప్పినట్లు చెయ్: రోహిత్‌కు BCCI మెసేజ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్టులు, టీ20 లకు గుడ్ బై చెప్పిన రోహిత్ శర్మ ఫ్యూచర్ పై క్రికెట్ ఫ్యాన్స్ లో చాలా రోజులుగా గందరగోళం నెలకొంది. 2027 వరల్డ్ కప్ లో హిట్ మ్యాన్ ఉంటారా..? ఉండరా..? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతూనే ఉన్నాయి. ఈ విషయంలో బీసీసీఐ రోహిత్ శర్మకు క్లారిటీ ఇచ్చింది. అందుకు సంబంధించి డైరెక్ట్ మెసేజ్ పంపడం చర్చనీయాంశంగా మారింది. రోహిత్ శర్మ 2024 జూన్ 29న టీ20 లకు, 2025 మే 7న టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. దీని తర్వాత ఇంటర్నేషన్ క్రికెట్ లో రోహిత్ ఫ్యూచర్ ఎలా ఉండబోతుందనే చర్చలు కొనసాగుతున్న వేళ.. బీసీసీఐ రోహిత్ తో మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫామ్, ఫిట్నెస్ కారణంగా రోహిత్ పై వేటు పడుతుందనే చర్చలు నడుస్తున్న వేళ.. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో.. ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ చేయటమే కాకుండా టోర్నమెంట్ లో టాప్ స్కోరర్ గా నిలిచి ఆశ్చర్యపరిచాడు హిట్ మ్యాన్. సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ కు మళ్లీ జాయిన్ అవుతున్నాడు. రాంచీ, రాయిపూర్, వైజాగ్ లో నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీలలో సౌతాఫ్రికాతో వన్డేలు ఉన్నాయి. వన్డేల ముందు బీసీసీఐ రోహిత్ మాట్లాడటం ఆసక్తిగా మారింది.

**బీసీసీఐ ఏం చెప్పింది..?**

సౌతాఫ్రికాతో తొలి వన్డేకు ముందు నవంబర్ 29న రోహిత్ కు మెసేజ్ పంపింది బీసీసీఐ. ఈ సందర్భంగా ఫిట్ నెస్, పర్ఫార్మెన్స్ పైనే ఫోకస్ చేయమని.. ఫ్యూచర్ గురించిన ఊహాగానాలను పట్టించుకోవద్దని సూచించింది. ఆస్ట్రేలియా సిరీస్ లో చూపిన అగ్రెసివ్ బ్రాండ్ క్రికెట్ ను కంటిన్యూ చేయాలని రోహిత్ కు చెప్పింది. రోహిత్ ఫియర్లెస్ బ్యాటర్. ఆస్ట్రేలియాలో కండిషన్స్ దారుణంగా ఉంటాయి. అయినప్పటికీ సిరీస్ లో హైయెస్ట్ రన్ స్కోరర్ గా నిలిచాడు. అదే విధంగా ప్రస్తుత సిరీస్ లో కోహ్లీతో కలిసి టీమిండియాను లీడ్ చేయాలని సూచించింది. యంగ్ బ్యాటర్స్ లో కాన్ఫిడెన్స్ నింపాల్సిందిగా సూచించింది.

**సౌతాఫ్రికా సిరీస్ తర్వాత రోకో ఫ్యూచర్ పై నిర్ణయం:**

2027 వరల్డ్ కప్ ను దృష్టిలో ఉంచుకుని రోహిత్, కోహ్లీ ఫ్యూచర్ పై దృష్టి సారించిన బీసీసీఐ.. సౌతాఫ్రికాతో సిరీస్ తర్వాత ఈ అంశంపై మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. వాళ్ల ఫ్యూచర్ గురించి క్లారిటీ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని.. బీసీసీఐ కి చెందిన వర్గాలు తెలిపాయి.

## రెండు వేదికల్లో డబ్ల్యూపీఎల్ 2026 మ్యాచ్‌లు..

- **జనవరి 9న డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ ప్రారంభం**
- **తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢీ**
- **నవీ ముంబై, వడోదర నగరాల్లో మ్యాచ్‌ల నిర్వహణ**
- **ఫిబ్రవరి 5న వడోదరలో ఫైనల్ పోరు**
- **తొలిసారిగా జనవరి-ఫిబ్రవరి నెలల్లో టోర్నీ**



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి ( శనివారం విడుదల చేసింది. ఈ మెగా టోర్నీ జనవరి 9న ప్రారంభం కానుండగా, తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్, 2024 విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. ఈ ఆరంభ మ్యాచ్‌కు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదిక కానుంది. ఈ సీజన్‌లోని మ్యాచ్‌లను రెండు నగరాల్లో నిర్వహించనున్నారు. తొలి దశలో భాగంగా జనవరి 9 నుంచి 17 వరకు నవీ ముంబైలో 11 మ్యాచ్‌లు జరుగుతాయి. అనంతరం టోర్నీ గుజరాత్‌లోని వడోదరకు షిఫ్ట్ అవుతుంది. ప్లేఆఫ్స్‌తో సహా మిగిలిన 11 మ్యాచ్‌లకు వడోదరలోని కోటంబి స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 5న ఫైనల్ మ్యాచ్‌ను కూడా ఇక్కడే నిర్వహిస్తారు.

లీగ్ దశ ఫిబ్రవరి 1న ముగియనుండగా, పాయింట్ల పట్టికలో రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య ఫిబ్రవరి 3న ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. టేబుల్ టాపర్‌గా నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. గత మూడు సీజన్లుగా ఫిబ్రవరి-మార్చి నెలల్లో జరిగిన ఈ టోర్నీ, అంతర్జాతీయ మ్యాచ్‌లతో క్లాష్ కాకుండా ఉండేందుకు ఈసారి జనవరి-ఫిబ్రవరి విండోలో నిర్వహిస్తున్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన మెగా వేలం తర్వాత జట్లు మరింత బలంగా మారాయని, ఈ సీజన్ మరింత ఆసక్తికరంగా సాగుతుందని బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా తెలిపారు. ఇప్పటివరకు జరిగిన సీజన్లలో ముంబై ఇండియన్స్ రెండుసార్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఒకసారి టైటిల్ గెలుచుకోగా, ఢిల్లీ క్యాపిటల్స్ మూడుసార్లు రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

## రుక్మిణి ఖాతాలో మూడు పాన్ ఇండియాలు



మృణాల్ ఠాకూర్ యొక్క తాజా ఫ్యాషన్ ఎంపిక



ఇటీవలి కాలంలో రష్మిక మందన్న, కియరా అద్వాణీ, శ్రీలీల లాంటి పాపులర్ పేర్లు మాత్రమే వింటున్నాం. అలాంటి సమయంలో రేస్ లోకి దూసుకొచ్చింది రుక్మిణి వసంత్. ఈ బ్యూటీ కాంతార 2లో రాకుమారి పాత్రలో అద్భుత అభినయంతో ఆకట్టుకుంది. కాంతార 2 బాక్సాఫీస్ వద్ద దాదాపు 800కోట్లు వసూలు చేసింది.ఈ సినిమాతో పాటు, యష్‌తో %-%టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్%-%, జూనియర్ ఎన్టీఆర్ తో మోస్ట్ అవైటెడ్ %చీ=%నీల్ ప్రాజెక్టులోను నటిస్తోంది. రుక్మిణి కెరీర్ ఇటీవల కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని, ఇద్దరు బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్లతో సినిమాలు తన రేంజును అమాంతం పెంచేస్తాయని కూడా అంచనా వేస్తున్నారు. రెండు క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో చేరతాయని కూడా ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో పాటు మరో పెద్ద స్టార్ తో పాన్ ఇండియన్ సినిమాకి రుక్మిణి సంతకం చేయబోతోందన్న గుసగుస కూడా వినిపిస్తోంది.ఇక రుక్మిణి గురించి తెలుసుకోవాల్సిన చాలా విషయాలున్నాయి. ఈ భామ ఇకపై ఒకసారి ఒక విషయంపై మాత్రమే దృష్టి సారిస్తానని చెప్పింది. ఫోన్‌లు మన దృష్టిని చెదరగొట్టగలవు. కాబట్టి కొన్నిసార్లు నేను జర్నల్ లేదా స్కెచ్ చేసాను. పాత్ర నుండి భావోద్వేగపరంగా కొట్టుకుపోకుండా ఒక వస్తువుపై ఘాఢంగా దృష్టి పెట్టడానికి స్కెచింగ్ నాకు చాలా సహాయపడిందని రుక్మిణి తెలిపింది.రుక్మిణి నటనలోకి అడుగుపెట్టడానికి చాలా కాలం ముందు నుండి కథలను చాలా ప్రేమిస్తుంది. తన బాల్యం లోనే అమర్ చిత్ర కథ - టింకిల్ కామిక్స్ చదివిన రోజులను గుర్తు చేసుకుంది. స్వచ్ఛమైన హాస్యం కోసం, డెర్రీ గర్ల్స్ ఆమె ఎంపిక. తనకు %-%ఓం శాంతి ఓం%-% ఇష్టమైన చిత్రం అని కూడా చెప్పింది. ఇది పరిశ్రమను ప్రేమ సహా ఎప్పుడూ ద్వేషం నుంచి బయటపడేలా చేస్తుంది. నేను దానిని చూసిన ప్రతిసారీ కొత్తదాన్ని కనుగొంటాను అని రుక్మిణి చెప్పింది.



అబ్బురపరిచే రెడ్ డ్రెస్‌లో సారా అలీ ఖాన్ స్టన్స్

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com